యోగానందయ్య, చిల్లరిగె

భాగవతకథావళి

కాకినాడ, 1926

Record no. 707

Yōgānandayya, Cillarige

Bhāgavatakathāvaḷi

Kākināḍa, 1926

Record no. 707

Bibliographic Record Target

యోగానందయ్య, చిల్లరిగె.

భాగవతకథావళి / ఇది చిల్లరిగె యోగానందయ్య పంతులుగారు రచియించిరి.- 1. కూర్పు.- కాకినాడ : సుజనరంజనీ ముద్రాక్షరశాల, 1926.

iii, 60 p. ;18 cm.

Record no. 707

Yōgānandayya, Cillarige.

Bhāgavatakathāvaḷi / idi Cillarige Yōgānandayya pantulugāru raciyiñciri.- 1. kūrpu.- Kākināḍa : Sujanarañjanī Mudrākṣaraśāla, 1926.

iii, 60 p. ;18 cm.

Record no. 707

compliments by author
2-10-27

శ్రీ

భాగవతకథావళి.

ఇది

మధ్వ శ్రీ చిల్లరిగె యోగానందయ్య

పంతులుగారు రచియించిరి.

మొదటి కూర్పు.

కాకినాడ: సుజనరంజనీ ముద్రాక్షరశాలయందు ముద్రింపబడినది.

1926.

వెల రూ 0—6—6

అముద్రితగ్రంథములు

1. శ్రీయోగానందాంధ్రరామాయణము:—

ఇదారు కాండములు; పదివేల గద్యపద్యములు; అనేకయోగ్యతా పత్రికలుగలది. పండిత పామరజన మనోరంజనమైబహు బహూకృతులందినది. 1. బాలాయోధ్య కాండములు, 2. అరణ్య కిష్కింధా సుందరకాండములు. 3. యుద్ధకాండము” అనిమూడు సంపుటములుగా ముద్రింప నున్నాము. మహదార్థపర్థ మొసంగు సుదారపురుషపుంగవులం గ్రంథమునందీ క్రింది చందమునఁ బ్రకటింతుము.

రూ 1 మొదలు 9 వరకు ధర్మ మొసంగువారి యూరు పేరులు పట్టికయం దుదహరింపఁబడును. రు. 10 మొదలు రు. 100 వఱకు నిచ్చువారి యూరు పేరులు కులగోత్రములు ధర్మచరిత్రములు మున్నగు విషయములు తగినట్టు పద్యరూపమ్ముగాఁ బ్రకటింపఁబడును. ఒక సంపుట మచ్చొత్తించు వదాన్య శిరోమణుల వంశావళిపూర్తిగా వర్ణింపఁబడును. ఒక్కొక్క సంపుటము ముద్రితమవుటకు రమారమి రూ 400 కావలెను.

ఇంతవఱకు ధనసహాయము చేసినవారు బహుస్వల్ప సంఖ్యాకులగుటచేత గ్రంథ ముద్రణమున కారంభించుటకువీలు కలుగకున్నది. వారిపేర్లు

1. మ. రా. శ్రీ. వల్లభ పురుషోత్తముగారు, పశ్చిమగోదావరిజిల్లా, ఎలమంచిలి లంక. రూ. 20
2. ,, అరిమిల్లి రామయ్యగారు. 10.
3. ,, కటువర్తి రామబ్రహ్మముగారు కృష్ణాజిల్లా బందరు. ,, 6.

పండిత మహాశయాభిప్రాయములు

బ్రహ్మశ్రీ మలపాక సూర్యనారాయణ గారు బి. ఏ. ఎల్. టి. స్కూళ్ల డిప్యూటీ ఇనస్పెక్టరు రాజోలు:.

రాజోలు బోర్డుహైస్కూలు ప్రధానాంధ్రోపాధ్యాయులగు బ్రహ్మశ్రీ మధ్వశ్రీ చిల్లరిగె యోగానందయ్య పంతులుగారి “భాగవత కథావళి” యనెడి గ్రంథము చిరకాలము క్రిందటనే బోర్డు యెలిమెంటరీ ప్రైమరీస్కూలు బోధకులుగానున్నపుడే వ్రాసిరంట. గుడివాడ తాలూకా గుడ్లవల్లేరు గ్రామములోఁ దాము హెడ్మాష్టరుగా నుండినప్పుడు పయివ రీతరగతి బాలురచే చేతత్కథలు వ్యాసరూపముగా వ్రాయించి భాషాభివృద్ధిని భగవద్భక్త్యభివృద్ధిబుద్ధిని బొనరించి గ్రామస్థులచేతను పాఠశాలాధికారుల చేతను మన్ననలు వడసి యున్నారని యెఱుఁగుదును. స్వభావసిద్ధమైన కవిత్వశక్తియు భగవద్భక్తియు స్వప్రభురక్తియు పీరిగ్రంథముల యందు మూర్తీభవించి యుండును. ఇట్టిగ్రంథ పఠనము చేతనేకాని యాంధ్రవిద్యార్థులు పురోభివృద్ధిని గాంచుటకు వీలుండదు.

భాషాశైలి యందీగ్రంథవచనము ప్రయిమరీ విద్యార్థికిఁగఠినముగాఁ దోఁచునట్లుకన్పట్టుచున్నను బోధించుబోధకులు సమర్థులయిన యెడల సౌలభ్యము యుత్సాహము పుట్టింపక పోదు. నాల్గయిదు తరగతులవారికిది పఠనీయ గ్రంథముగాఁ బెట్టుటకుఁ దగియున్నది. వాచకరూపముగా బోధించుటకును, నాటకరూపముగా నాడించుటకును, వ్యాసరూపముగా వ్రాయించుటకును, బెక్కునీతులను బోధపఱచుటకును ఇందలి

కథలు తగియున్నవి. కథావిషయమును నీతినిగూడఁ దెల్పుటకును జ్ఞాపకముంచుకొనుటకును దగినట్లు ప్రతికథకును నొక్కొక పద్యము చక్కని శైలితో వ్రాయఁబడియె.

భారత వర్షముయొక్క నాగరకత, నిజముగా మహాభారతములోని యాదర్శకములమీఁద నాధారపడియున్నదే. మానవజాతికి మానవత్వము కల్గుటకువలసియున్న గొప్పగొప్పయాదర్శకములన్నియు రామాయణ భారత భాగవతముల యందేయున్నవి. అట్టియా గ్రంథములు పూర్వము ప్రతిగ్రామమునను వీధిపురాణములుగాఁ జదువఁబడుచుండెడివి. నగుటచే గ్రామస్థులు నీతిమత దూరస్థులుగాక వెలసెడివారు ఇప్పుడో యాంధ్రభాషాశూన్యులై పురాణ గ్రంథములు విడిచి మూర్ఖసామాన్యులవుచున్నారు. విద్యాశాఖాధికారులు సర్వమాన్యులీ విషయములు గ్రహించియే నూత్నబోధనా పద్ధతులు నియమించి యాంధ్రభాషకుఁ బ్రాముఖ్యమిచ్చియనేక పాఠశాలలు నెలకొల్పుచున్నారు. అయినను విద్యార్థులుత్సాహవంతులు గాకుండుటకు బోధకుల బోధనాలోపమే యనితెలియవచ్చుచున్నది.

కాఁబట్టి యనేకవిధ నీతిబోధకమగునట్టి యీగ్రంథము ప్రాథమికాగ్రగణ్య పాఠశాలలలోఁ బెట్టుటకును ద్వితీయపఠనీయ గ్రంథముగా నైనను నేర్పరించుటకును విద్యార్థులకు భాషాభివృద్ధియు జ్ఞానాభివృద్ధియుఁ గలుగఁజేయుటకును గోరుచున్నాను. ఇట్టిగ్రంథములనేకములు వ్రాయుట కీపంతులు గారికిఁ బ్రోత్సాహ మొదవించి యాయురారోగ్య భాగ్యములు సంపూర్తిగా నొసంగుటకయి శ్రీభగవంతునిఁ బ్రార్థించుచున్నాను.

మ. రా. శ్రీ గార్లంక వీరవెంకటసత్యనారాయణగారు,
బి. ఏ. యల్. టి గణితశాస్త్ర బోధకులు, వి హెచ్ స్కూలు
రాజోలు.

కవులు భావప్రపంచ నిర్మాణ కర్తలు. ఆకవుల జీవిత చరిత్రములు, వారి యాదర్శములు, వారిప్రయత్న ఫలాఫలముల వృత్తాంతములు, వారిగ్రంథములతోపాటితరులకు మార్గదర్శకములు నుత్సాహదాయకములు నగును. ఈభాగవత కథావళివలెనే యీకృతికర్తలగు మద్వశ్రీ చిల్లరిగె యోగానందయ్య పంతులు గారి జీవిత చరిత్రమును గొన్ని విషయముల నీతిబోధకము.

ఇరువదిసంవత్సరముల ప్రాయమువరకు హోళీకుర్తై, నిజదారసుతోదరపోషణార్థము ప్రాథమిక పాఠశాలోపాధ్యాయపదవికి వలయునర్హతకై గుంటూరున ట్రయినింగుబడిలోఁ జేరి యచ్చటఁ జదివిన కందుకూరి వీరేశలింగకవికృత హరిశ్చంద్ర నాటకము తన భావికవితా వల్లిక కంకురము కాఁగ, సాంసారికసంబంధబాధలు పెక్కింటికి లోనయ్యును దదంకురమునకుఁదగు దోహదము చేయుచుఁ, గేవలము స్వయంకృషివలనవీసపట్టుదలతో, నంతరాయములకు వెనుకంజవేయనిహృదయముతోఁ, బాటుపడి, యాకవితావల్లికను బెంచి పెద్దఁజేసిరి. తద్వల్లికాప్రసూనములేయీభాగవతకథావళి,బాల

శతకము జ్ఞానవతి దేవయాని కనకవల్లి మున్నగునవి అంతియ కాక యేచిల్లరపొత్తములనో వ్రాసి నాలుగు డబ్బులుసేకరించు నుద్దేశము మొదటనుండియు లేకుంటనుదమజీవితమే భక్తిరసప్రధానమవుటను, భవతారకమనియెంచి, శ్రీమద్యోగానంద రామాయణరచనా భారధురంధరులై, తమయుద్యోగవిధులు సక్రమముగ నెఱవేర్చుచునే, యెటులనో వ్యవధి కలుగఁజేసికొనుచు, నెనిమిది సంవత్సరములు తద్భార నిర్వహణదీక్ష వహించి, కడచిన దుందుభి వత్సరమున నా రామాయణమును బదివేల పద్యగద్యములు కలదానిని బూర్తిచేసిరి.

అవకాశ మొదవినయపుడెల్ల నితరుల కాంధ్రభాషయందభిరుచి కలుగఁజేయ బ్రయత్నించుటయు భాషాభిమానముకలవారైనఁ దటస్థించిన యెడల ప్రోత్సాహ వాక్యములనో వలయు సాహాయ్యము చేయుటనో వారిచే భాషాసేవ చేయించుటయు, వీరిజీవిత ముఖ్యాదర్శములలో నొకటి. ఈ యాదర్శమే యీభాగవత కథావళీ రచనకును ముఖ్యకారణము. బాలబాలికలు కథలను నీతులను నేర్చుకొనుచు భాషాజ్ఞానము కూడ నభివృద్ధిచేసికొనుట కనువగు తీరున నీకథలను రచించిరి. వీనిని గొన్నితరగతులలోఁ బఠియింపించి, చాలవిధముల నుపయోగకరములని తోఁచుటచే నిప్పుడు ముద్రింపించిరి. బాలురకీ గ్రంథము పఠనీయముగ నేర్పడినచోఁ గృతికర్తలు చాలవఱకుఁ గృతకృత్యు లగుదురు.

౧ నారదుఁడు.

తొల్లిస్వర్గలోకమున గంధర్వగణంబున నుపబర్హణుండనువాఁడుండె. ఆతఁడు గాంధర్వ విద్యయందును రూపసౌందర్యమునందు నగ్రగణ్యుఁడు. ఒకనాఁడు బ్రహ్మలోకమున విశ్వస్రష్టలు సత్రయాగం బాచరించుచు విష్ణుకథానృత్యగానంబులకొఱకు గంధర్వగణంబులను నప్సరోజనంబులను నాహ్వానమొనర్చిరి. తదర్థమై వారందఱువెళ్లిరి. అందుపబర్హణుండు కొంతసేపుమాత్రముండి స్త్రీలోలుఁడై గంధర్వకామినులం గూడి తత్సభాధ్యక్షుల యాజ్ఞ గైకొనకయ స్వపురికి మరలివెళ్ళుచుండుటం గాంచి స్రష్టలు కోపారుణదృష్టులై "పెద్దలయనుమతింబడయక సభనువీడి చనువాఁడు తద్దోషంబనుభవింపక తప్పదు భూలోకంబున శూద్రజాతినుద్భవించెడు" మనిశపించిరి. వాఁడట్లు తత్క్షణము జనించె.

ఆతనిం గన్నశూద్రస్త్రీ యొకవేదవాదియింట దాసియైయుండెను. సుతుండు గలిగినయనతికాలమునన యామెభర్తృవియోగ దుఃఖము నొందె. అయినను నాస్త్రీకుటుంబమునే పోషకవర్గముగా నమ్ముకొని కడుశ్రద్ధతో బిడ్డను బెంచుకొనుచుఁ బోషించుకొనుచుండె. ఒకనాఁ డాభూసురోత్తముఁ నింటికిఁ గొందఱు మునీంద్రు లతిథులై విచ్చేసిరి. వారినిసకలవిధములఁ బూజించి యుపచారార్థము తనదాసీపుత్రకు నాబ్రాహ్మణుండు మునులతోఁ బంపె. ఆమునిపుంగవులు చాతు

ర్మాసవ్రతం బొకయాశ్రమంబునఁ గడపుచుండిరి. పంచవర్ష
ప్రాయుండయ్యు నబ్బాలుండు మహాభక్తియుక్తుండై ఋషు
లమనంబులు సంతోషపూర్ణంబు లౌనటుగొల్చుచుండె మౌను
లాపిన్నవానిం గడుంగడుమెచ్చి సమస్తశాస్త్ర పురాణంబులు
చక్కఁగా బోధించిరి. వాఁడును మేధావియై గ్రహియించె.
తుదకు జ్ఞానోపదేశం బొనర్చి వారబ్బాలు నిలుసేసుమనిరి.
వాఁ డట్లుచేరెను.

ఒకనాఁటిరేయి వానితల్లి విప్రునింట నావుం బాలు
పిండుచుండి విషసర్పదష్టయై మృతినొందె. మానవబుద్ధిచేఁ
దత్కుమారుండు కొంతవడి జననీమరణ దుఃఖవేదనం బొరసె
గాని యాయతీంద్రులబోధనామృతముచే సంతాపంబున
ణంచుకొని దహనసంస్కారాది పరలోకక్రియలు మాతృభక్తి
తోనాచరించి భీకరాటవిం జొచ్చి తపోనిష్ఠయందుండెను
కతిపయవత్సరంబులకు భగవంతుండనుగ్రహించి యశ
రీరవాక్కులతో వత్సా! నీ వీశూద్రజన్మంబున నన్నుం జూ
డనేరవు. ప్రళయారంభమున బ్రహ్మ సుషుప్తిం జెందునప్పుడు
వానియుచ్ఛ్వాసమునుండి హృదయాగారంబు ప్రవేశించి మ
రల సృష్ట్యాదిని నిశ్శ్వాసమునుండి బయల్పడి నాకు సద్భక్తుం
డవై సర్వలోకసంచారివై జ్ఞానబోధసేయుచుండు వనినుడివె.
అతఁ డవ్విధమున జన్మించి బ్రహ్మమానస పుత్రుం డనియు
సుపర్వలోకమునందుండి యమరమునియనియు, నారదుండ
నియుఁ బేరొందె ఒండొరులకు జగడముపెట్టి సంతసించువాఁ
డు గావునఁ గలహాశనుండని ప్రసిద్ధికెక్కె.

కం॥ పెద్దలకుఁ జేయుసేవలు
తద్దయు మనకోర్కు లిచ్చి ధన్యులఁ జేయున్
బెద్దలను గొల్చినారదుఁ
డోదికతోఁ బూర్వమందు నొందఁడె ఫలమున్॥

౨ చిత్రకేతుఁడు

పూర్వము శూరసేనదేశములను క్షత్రియోత్తముఁడైన
చిత్రకేతువు పరిపాలించుచుండె. రణరంగంబున శత్రువులదృ
ష్టులు మిఱుమిట్లుగొల్పువానిరథకేతువుయొక్క చిత్రవిచి
త్రవర్ణంబులచే సార్థకనాముఁడాయె అతఁడు బహుధర్మాత్ముం
డగుటం జేసి రాష్ట్రజములు వర్షక్షామాదిపీడలం బొరయరు
దేశక్షేమంకరుం డగు నాభూవరేంద్రుండు స్వలాభమే కోరక
జనులకుమితిమీఱినపన్నులు నెత్తివేయక, తగువసతులేర్పరచు
చు గాపాడుచుండుటవలన సర్వజనులురాజభక్తులై సుఖసంప
దలతో నలరారుచుండిరి,

సకలైశ్వర్యంబులుబహుభార్యాభోగంబులున్ననునాతఁ
డు సంతానభాగ్యభాస్కరోదయంబుం గాంచకునికి వాని
దివ్యభవన మంధకారకూపంబువలెను, సంతానవిహీనస్వర్గంబు
వలెను, సమాదరణశూన్యమృష్టాన్నోపేత భోజనంబువలెను,
విద్వద్దూరసభామందిరంబువలెను, సరసకవితార్థశబ్దసంపద్బా
హ్యకావ్యంబువలెను సంతోషకరంబుగాక వెలవెలపోవుచుండె
పుత్రార్థియై నిరంతరదానధర్మంబులు, మహోపవాసవ్రతము

లుగావించుచుండె విత్తమున్నవారికి బిడ్డలు- బిడ్డలున్నవారికి విత్తమును గలుగఁజేయుని యావాలవిధింగూర్చి యొకానొకప్పుడు కరంబు దూఱుచుండు.

ఒకనాఁడు బాల్యమిత్రుఁడైన యంబరీషమహాముని రాజుంజూడవచ్చె. అర్ఘ్యపూజావిధులతో నామునింగౌరవించి యుచితాసనాసీనుంజేసి భూధవుండు వినమ్రుండై "మౌనిపుంగవా! సుతులులేనివారికి నాకగతులు లేవందురుగదా; యనపత్యుండ నౌనాక గతియింకేది! ఈసర్వసర్వంసహాసామ్రాజ్యభోగంబులునాకేల? నాతనువింకేల!,, యని పరిపరిభంగులు పరితపించుచుండ సంయమీశ్వరుండు కరుణాయత్తచిత్తుండై రాజా! విచారపడిన లాభములేదు- మున్ను దశరథాదులు పడసినట్లు పుత్రకామేష్టి నొనర్చి పుత్రుంబడయున ,, దని తద్విధానసంధానంబులంబోధించి స్వచ్ఛందగతింజనియె.

ధరారమణుండాచొప్పున వలయువస్తుసంభారములెల్లం దెప్పించి సహస్రమువిప్రనికాయంబులను రప్పించి యాసవనము సాంతముగావించునంత దేవతావరప్రసాదంబునఁ బాయసాన్నభర్మకలశంబా యజ్ఞహోమకుండంబునందావిర్భవించె మహానందముతో రాజుదానినందుకొని పట్టమహిషియగు కృతద్యుతికొసంగె, ఆమె తత్పాయసంబారగించి గర్భవతియై బాలచంద్రునివంటి బాలుంగనియె. పుత్రవతియైనతత్కళత్రమందు ధారుణీకళత్రుండెక్కువ మక్కువంజూపుచుండె.

తక్కిన జాయలాకృతద్యుతియందపరిమితాతొంతిగలవారైరిగాని పెళుసుమాటలతోఁ బ్రయోజనము గానరాదని లోలోనందలంచి తియ్యనిపలుకులతో నెయ్యమూనిపై

నగపడుచుచు నొకనాఁడు తొట్టెలో ముద్దులమూటయై నిద్దురించుచున్నయాపట్టింబట్టి గొంతునులిమి చంపి కసిదీర్చుకొనిరి. ఆదుఃఖవార్త రాజువిని మూర్ఛిల్లి కొంతవడికిఁ దెప్పిరిల్లె. పిదపఁ బుత్రశోకానలజ్వాలలం భరింపఁజాలక జననీ జనకులిరువురు మతిచెడ్డవారైరి. ఆహా! సవతితల్లులు! ఎంతకఠినురాండ్రు! ఎంతపాతకకృత్యమొనరింప సాహసించిరి!!.

ఆ॥ వె॥ కన్నతల్లికన్నఁ గాచువారలులేరు
సవతితల్లికన్నఁ జావులేదు
చిత్రకేతుసుతుని శ్రేయస్సుగనలేక
సవతితల్లులతనిఁ జంపలేదె.

3 వృత్రాసురుఁడు

చిత్రకేతుండట్లు పుత్రశోకాతురుండై మతిచెడి మంచమెక్కె. మంత్రిసామంతాదివిహితవర్గ మెంతహితము బోధించినను మతిదిరుగదయ్యె. మనోవ్యాధికి మందులేదన్నట్లు లెందఱు భిషగ్వరు లెన్నిదివ్యౌషధములిచ్చినను బూడిదలోఁ బోసిననెయ్యివలె వ్యర్థమవుచుండె. ఆహా! కడుపుమంట యెంతవింతయైనది! ఎంతచింతాకరమైనది!!

పుణ్యపరిపాకవశంబున నొకనాఁడు మిత్రుఁడైన యంబరీషుఁడు నారదసహితుఁడై మఱల రాజుంజూడవచ్చె. మునులరాకవిని యెదురేగి యంబరీషమహర్షింగాంచి యత్యంతశోకావిలమానసుండై భూధవుండు "మునీంద్రా! భవద్వరప్రసాదలబ్ధుండైనపుత్రునిఁగాంచి సుఖసముద్రంబున నోలలాడుచునన్నుఁగాంటిఁగాని యిట్లు దుఃఖాంబుధింగడు మునుంగు

దునని కలలోనైన నెఱుంగనైతి! నావంటిపాపిష్ఠజన్మునకా
బంగరుబిడ్డఁడు దక్కునా! నాకింకేదిదిక్కు! ఈశోకానలంబె
ట్లాఱు!" యని బహుభంగుల వాపోవందొడంగె. కలహాశను
కాళ్లమీఁదంబడియున్నట్లే విలపించె.

అంబరీషమునీంద్రునిఁ బురస్కరించుకొని కలహభోజ
నుండు "చిత్రకేతుమహారాజా! సుజ్ఞానఘనాఘనంబుద
యించి వర్షించినంగాని యజ్ఞానశోకదవానలంబడంగదు. సా
వధానుండవై నావచనంబులాలకింపుము. సతీసుతాదులు
మోహపాశముచేఁ గల్పింపఁబడినవారుగాని యాత్మసంబంధు
లుగారు ఆత్మసంబంధిపరబ్రహ్మస్వరూపంబుకాని యితరము
గాదు. పరమాత్ముని నమ్మినవారికెన్నఁటికిని శోకవిచారములు
పోవు నామరూపశూన్యంబై, యనద్యంబై నాశములేనిది
పరమాత్మ. ఉపాధివలన వేఱుకాఁబడి పరమాత్మప్రతిబింబ
మైనదియె జీవాత్మ సంసారమోహనిమగ్నుఁడై జీవాత్మ
జననమరణక్లేశంబులందుచు భవాబ్ధిందాఁటలేకుండును. నీవిప్పు
డట్టి మోహసముద్రంబునఁబడి చింతించుచున్నావు. కర్మతం
త్రముచే సతీసుతాది రూపంబులుగల్గి సుఖదుఃఖంబులిడుచుం
డు. ఇన్నిమాటలేల! ప్రేమయున్నచోటఁ బీడయుండకమానదు.
నెత్తురున్నచోట నొప్పియుండక పో"దని వైరాగ్యముఁబోధించి
యొక మహామంత్రముపదేశించి "దీనితో నీవాంఛితంబీడేఱు"
నని చెప్పెను. మునులంతట స్వేచ్ఛావిహారులయి చనిరి.

రాజు యథావిధిగఁ దదీయమంత్రము సప్తాహోరా
త్రములు దీక్షాపరుండై పఠింప నొక దివ్యవిమానంబు ప్రత్య
క్షమై "రాజశేఖరా! దేవేంద్రాజ్ఞానుసారినై వచ్చితి;

మీమంత్రోచ్చారణదీక్షకు మెచ్చి యామహానుభావుండు
మీయిష్టానుసారినై సంచరించునట్లు నాకనుజ్ఞయిచ్చెను. ఏమి
సెల" వని బహుమానోక్తులతోఁ బల్కు భూజానియలరి దాని
పై నధివసించి "స్వర్గలోకవాసియైననాసుతుచెంతకుఁదీసి
కొనిపో" మ్మని యాజ్ఞాపించెను.

క్షణమాత్రములోనది యాటకుంగొనిపోయి కందుక
క్రీడానందపరవశుఁడై యున్న దివ్యశరీరనందనుఁజూపె రాజు
పుత్రవాత్సల్యముతో "బిడ్డా" యని పరిష్వంగసుఖంబునొం
దడగ్గఱె; "ఛీ! ఛీ! ఎవఁడురా! నీబిడ్డ! నీవంటివారనేకులు
నాకుఁ దండ్రులైరి. మానవాధమా! పో! పో" మ్మని చీవాట్లు
పెట్టెను. అప్పుడుపుడమిఱేఁడు మోహపాశములు పటాపంచ
లుగాఁద్రెంచి వైరాగ్యచిత్తముతో యదృచ్ఛావిహారియై సర్వ
లోకసంచరణ విమానవిభ్రాజితుండై మెలంగుచుండె

కొంతకాలమట్లు విహరించినపిమ్మట నొకనాఁడు కై
లాసంబునకేగె అచ్చట నపర్ణాసహితుండైన శంకరుఁడుప్రమ
థగణసేవితుండై పేరోలగంబుననుండెను. మహాదేవుండైనను
గౌరీసమేతదేహుండైనశివుఁడు తనవలె విరాగికాలేదనియు
మోహపాశాలు తనపగిది ద్రెంపలేదనియు, మానవగర్వ
బుద్ధిచేఁగించిజ్ఞుఁడైనవ్వెను అది పార్వతి గ్రహించి సర్వజ్ఞుల
డగు శంకరుం దూఱినదోషంబున భూలోకమందు రాక్షసుం
డవై జన్మింపుమని శాపించెను

వెంటనే భూపతి భూపతితుండై త్వష్టకుజన్మించె వాని
పేరు వృత్రాసురుండు ఘోరపాతకకృత్యంబులొనర్చుచు నొ
కసమయంబున దేవేంద్రునివజ్రధారకెరయయ్యె. కావున నే

యింద్రునకు వృత్రహుండనియు వృత్రభేదియనియుబిరుదంబు వచ్చెను

వె. గొప్పవారినెపుడుఁ దప్పులెన్నఁగరాదు
సముఖమునకుఁ బోయి చనువుతోడఁ
జిత్రకేతుఁడట్లు శ్రీపార్వతీశాప
మొందియసుర జన్మమొందలేదె.

ధ్రువుఁడు

ఉత్తానపాదుం డనుమహారాజుగలఁడు. వానికి సునీతి సురుచి యను నిరువురుభార్యలుగలరు. పెద్దభార్య పేరునకుఁ దగినట్లు మంచినీతిగలదే కాని సురుచివలె శరీరసౌందర్యము నందు రాజునొప్పించినదిగాదు. చిన్నదికడుజాణయై పతినిస్వవశునిగా జేసికొనెను:అందుచే దఱచుగా రాజు చిన్నభార్య యంతిపురముననే యుండుచుండువాఁడు స్వాతిచిన్కులకు ముత్తెపుఁ జిప్పలకరణి నిరీక్షించుచుండి చిత్తమువచ్చినపుడు వచ్చుభర్త నతిభక్తితోఁ బూజించుచు సునీతికాలముపుచ్చుచుండెను ఆనాఁడయినను సురుచితో గ్రామాంతరము వెళ్ళెదనని సాకుసెప్పితేఁడు పెద్దభార్యయింటికిఁ జొచ్చువాఁడే కాని స్వాతంత్ర్యముగా బహిర్గతముగా వచ్చువాఁడు కాఁడు. ఆవిషయ మానురుచియెపుడేని విన్నయెడల రాజచే నథమపక్షము రెండుమూడు మాసములు బ్రతిమాలించుకొని శయ్యాసుఖంబునకు రానియ్యకొనుచుండెడిది. ఆయిద్దఱిల్లాండ్రకుఁ జెఱియొకమగసిసువుగల్గెను.

ఒకనాఁడు పెద్దభార్య కొమరుఁడు పినతల్లిమేడలో నున్న తండ్రియొడిలోఁ గూర్చుండఁబోయెను. వెంటనేపినతల్లి వెనుకకు లాగి "ఓరీ! ఇప్పుడు నీతండ్రియంకపీఠమునఁ గూర్చుండుటకుఁగాని, పిమ్మట సింహాపీఠముపై నధివసించుటకుఁ గాని నీకుహక్కు లేదు అందులకుఁ దగినవాఁడునాతనయుండే చుమీ. నీకాయోగ్యత లేదు. గనుకనే నాగర్భమున జనింపలేదు. పో పో" మ్మని కసరికొట్టెను. మాంత్రికునియొద్ది సర్పముచందమున మానవనాథుం డేమియుననకమిన్నకుండెను.

అప్పుడు వాఁడైదేండ్లవాఁడై ననురోషావేశస్ఫూర్తితో మాతకడకునేగి యావృత్తాంతము యావత్తునుడివి సవతితల్లికిఁ గల యసూయాబుద్ధినెల్ల నామూలాగ్రముగానెఱింగి "అమ్మా నాపినతల్లి ప్రయోగించినపలుకులు వాఁడిగలములుకులై హృదయమును భేదించుచున్నవి తల్లీ! సెలవిచ్చితివేని తపోనిష్ఠా ప్రవిష్టుండనై యామెకుఁ బ్రతిఫలము కార్యములచే నగపఱచెద" నని యనేకవిధముల మాతను సమ్మతింపఁజేసి ధృతిమంతుండై నిర్జనకాంతారంబున కరుదెంచుచుండెను. అంతట నారదమునీంద్రుం డెదురుపడి నీకుజయమగుఁగాక యని దీవించి యోగమంత్రోపదేశం బొనరించి చనెను.

బాలుఁడు బహుసంవత్సరములు ఘోరతపస్సుఁ జేసె భక్తవత్సలుం డగుభగవంతుండుమెచ్చి యొకఋషీశ్వరునిచాడ్పున దర్శనమిచ్చి "బాలకా! నీనిశ్చలబుద్ధికి సంతుష్టిం జెందితి ధ్రువుండనిలోకంబునఁ బరఁగెదవు. ఇర్వదాఱువేల యేండ్లు భూచక్రంబెల్ల నవక్రపరాక్రమధురంధరుండవై పాలించెదవు ప్రత్యర్థిభయంకరుండవై యర్థిక్షేమకరుండవై దుష్టనాశంక

రుండవై సుగుణాలంకరణ శంకరుండవై కీర్తిగాంచెదవు. పిమ్మట శాశ్వతధ్రువనక్షత్రంబవై యంతరిక్షంబునం బ్రకాశించు చుండెద,, వని వరమిచ్చి తిరోహితుండాయెను.

ధ్రువునితల్లి యచిరకాలంబున వత్తునన్నపుత్రుండొంతే కాలం బరుదెంచినను రామిచే వన్యమృగంబుల వాతం బడినాండని కంటికింగడవెడు నీరువదలుచు దుఃఖించు చుండెను. సురుచిబహుసంతోషించుచుండెనంతలో దేవమౌని యచ్చోటికేగి సునీతితో "నీకుమారుండు స్వల్పకాలములో వచ్చి తండ్రియనుజ్ఞవడసి సింహాసనంబెక్కు,, నని తెల్పి చనెను. కొంతకాలంబునకు ధ్రువుండు పట్టణము ప్రవేశించెను. కన్నతల్లితోపాటు ధ్రువునికొఱకుం జింతించు చున్న సురుచికొమరుండభిముఖుండైవచ్చి "అన్నా! దుష్టురాలు మాయమ్మ కఠినవుమాటలాడిన దన్నమాత్రముననే నిన్నుంగాదని నేనురాజ్యపరిపాలనకుం బూనుకొనెదనన్నాటివే అన్నా! ఎంత కష్టపడితివో కదా; యింతకాలము కాఱడవిలో,, ననియగ్రజాను రాగముగపలుకుచు నాలింగనముచేసికొనెను ఆనందాశ్రువులతో నుభయులు మేనులుతడుపుకొనిరి. పిమ్మట నెల్లవారిచే గారవింపఁబడి ధ్రువుండు రాజ్యసింహాసన మెక్కెను అసూయాగ్రస్త యగువిమాతసిగ్గునఁదలవంచుకొనెను. గుణసంపత్తిచే నుత్తముండని సురుచిసుతుండు పేరువొందెను. ధ్రువుండట్లు రాజ్యమేలి యపుడు ధ్రువనక్షత్రమై మింటం బ్రకాశించుచుండె.

పా. మానవంతుండైన మానవుండవనిలోఁ
బరువములకునోర్వం డొరులవలన

ధ్రువుండుసవతితల్లి దూఱినదనికాదె
తపమొనర్చికీర్తి ధాముండయ్యె.

వృకాసురుండు.

పూర్వము వింధ్యపర్వతదక్షిణ దేశంబంతయు నరణ్యమయము దానికి దండకాటవియనిపేరు శాకునులందుం బెక్కండ్రుండి నిఖిలజనపదంబులకేగి బహువీడలొనర్చెదువారు మార్గస్థులతలలుగొట్టి భక్షించుచుండుటచే మానవభోజులనియు, మాంసాశనులనియు, దోషాచరులనియు, బిరుదంబులంది జీవించుచుండ్రు వారిలో శకునాసురుండును, వానికుమారుండు వృకాసురుండును శిఖామణులు.

ఒకనాఁడొక ఋషీంద్రునింగాంచి వృకదైత్యుండు "మునీశ్వరా! ఏదేవునారాధించిన సత్వరముగ సాక్షాత్కరించు,, నని ప్రశ్నింప "రక్షశ్శేఖరా! పొలదిండులకొలంబునకు నీవుల మానై పరఁగినభవుండే సులభలభ్యుండు వానింగొల్చితివేని నీవాంఛితంబీడేఱు,, నని పూజావిధానక్రమంబులుసెప్పి చనె.

అదిమొదలు వృకాసురుండు శివపూజాధురంధరుండై కాలముగడపుచుండె. పరమేశ్వరుండు ప్రసన్నుండుగానంతన హోమకుండంబున నిజశరీరమాంసఖండంబు లాహుతిసేయనారంభించె. తుదకొకనాఁడు గండ్రకత్తెఱచే శిరఃకర్తనం బాచరించుకొని వేల్పసమకట్టె. వానియుగ్రతపంబున కత్యంతాశ్చర్య హర్షంబులంది యుగ్రుండు నిజరూపంబగపఱచి "దైతేయాగ్రణీ! కోరుమేదేనివర,, మనిపలికె. వృకుండు

గౌరీరమణా! నాయఱచెయ్యి యెవరి నెత్తిపైఁ బెట్టినను శీఘ్రమే వారిశీర్షంబులు సహస్రశకలంబులు కావలయు,, ననికోరఁగా నసమానతపం బాచరించుట యసమానవరంబు కాంక్షించుట యవ్వానికే తగునని యసమనేత్రుండు తద్వరంబు ప్రసాదించెను.

వెంటనే యారక్కసుండు "మృత్యుంజయా! నీవిడిన వరంబు చెల్లునో చెల్లదో నిదర్శనము చూచుకోవలయు. ఇచ్చట లాఁతివారెవ్వరును లేరు. నీశిరంబున నాచేతినుంతు; నిలఁబడు,, మనిదగ్గరకుఁ బోవ నాశంకయండఁగు నాశంకరుండు మిపుల వెఱపొంది పఱవఁదొడంగె. శివుఁడు పాఱిపోయినకొలంది వాఁడనుమానాస్పదుండయి వెంటఁబడియె అట్లుసురలోక బ్రహ్మలోకంబులుదాఁటి వైకుంఠంబున కేగుచుండిరి. పాకశాసనుండును వారిజాసనుండునుగూడ వృకునివారింపఁ జూచిరిగాని చేఁతగాకపోయెను.

వైకుంఠుండు వారియాపద్వృత్తాంత మెఱింగి వారుతనయొద్దకుఁ జేరకమున్నె వాఁడు వృకునకుఁ గానంగానంబడిన యోగిపుంగవుఁడువోలె వేషధారియై వృకాసురునకభిముఖుఁడైపోయి వానితోఁగపట ప్రశ్నంబులు కొంతసేపుజరిపి తనచేఁ గల్పింపఁబడిన కాసారంబొకటిచూపి "వృకాభిఖ్యా! వృథాకష్టంబేలపడెదవు! నీవెంత పరువెత్తినను శుచిర్భూతుండవుకానిదే కాత్యాయనీపతి నీకుదొరకఁడు. ఈసరోవరంబున స్నానసంధ్యానుష్ఠానంబు లొనర్చిపొమ్ము. తత్క్షణమే నీకతండును బట్టుపడునని చెప్పఁగా నాదుష్టాగ్రేసరుండు నమ్మి తానమాడుచుఁ దలతడుపుకొనుట కుద్యమించి తనచేతిని దల

మీఁదఁ బెట్టుకొని సహస్రభిన్నశిరస్కుండై మృతిఁ జెందె. పిమ్మటను మేశుం జూచి రమేశుండు పాపాత్ములకెప్పుడిట్టివరంబు లీయఁబోకుమనియు, నుపాయం బెఱుంగని వారికపాయంబు వాటిల్లుననియు బోధించె

ఆ. ఎంతబలిసినవాఁడైన నెంతశూరుండైన
నొంపవచ్చు యుక్తిఁ జంపవచ్చు
శివునివరమునొంది శివునె చంపఁగఁబూను
వృకుఁడు మడియలేదె విష్ణువలన.

౬ పరీక్షితుఁడు.

పాండవమధ్యముఁడైన యర్జునునిపుత్రుండు శూరాగ్రగణ్యుండభిమన్యుండు. అభిమన్యునిభార్య విరాటరాజుకుమారిక యుత్తర. ఉత్తరాగర్భజనితుండు పరీక్షితుఁడు ఇతండు మాతృగర్భగోళస్థుండై యున్నపుడు పాండవవంశము నిర్మూలమవుగాకయని ప్రయోగించిన యశ్వత్థామ బ్రహ్మాస్త్రముచేఁ బరీక్షింపఁబడియెఁ గాన బరీక్షితుండనియు, జ్ఞానవంతుండై తత్సమయమున జననియొక్క గర్భసంతాపచింతా ప్రలాపంబులును విష్ణుస్తోత్ర కలాపంబులును విని తానుగూడఁ దదస్త్ర సంతాపహరణార్థము సారసాక్షుని సంస్తుతించి వానిచేఁ బరిరక్షితుండై సుఖముగా బయల్పడి యంతర్బహిర్వ్యాపకుని భగవంతునిఁ గూర్చి సూక్ష్మబుద్ధిచేఁ బరీక్షించినవాఁడగుటవలనఁ బరీక్షిత్తనియు రెండు నామములొందెను.

పరీక్షితుండు సమస్తవిద్యాపారంగతుండైన పిదప యుధిష్ఠిరుండు మనుమునికిఁ జతుస్సాగరమేఖలావలయ భూవల

యుం బభిషేకంబొనర్చి విరాగియై తపోవనంబున కరిగెను, వాని వెనుకనే భీమార్జున నకులసహదేవ కుంతీద్రౌపదీ ప్రముఖ బాంధవశ్రేణియుఁ జనెను అభిమన్యుని సుతుండు తాతతండ్రు లపేక్షకు వన్నెదెచ్చుచు ధరాచక్రంబు ధర్మనిరతుండై పరి పాలించుచుండెను.

ఒకనాఁడు పరీక్షిత్తు మృగయావినోదాయత్తచిత్తుండై కాంతారభూములకరిగె. క్రూరమృగంబులనెల్ల భుజబలంబుమెరయఁ జెల్లాచెదరగునట్లు తఱిమియు నఱిమియు దుఱిమియును ఱిమియు పరిశ్రమంబుఁ బొంది పిపాసాపీడితుండై భటవర్గంబు నొకచోడించి జలాన్వేషియై క్రుమ్మరుచుండె ఏయెడను జలాశయము గపడదాయెను. తపస్సమాధియందున్న శమీకమహామునిం గాంచి వానియొద్ద గల కమండలూదకంబుల నిచ్చి నీరుపట్టుదీర్పఁగోరెను గాని యామునీంద్రుండు యోగావస్థయందుండుటచే మాఱుపలుకఁడయ్యె అంతమహోగ్రాంతరంగుండై భూకాంతుండు., హానీ ! గర్వశిరోమణీ! త్వాదృశతాపసశ్రేణికి దపోభంగంబొనరించుదుష్టమృగములనుద్రున్నాడి యత్యంతోపకృతియొనర్చు నాబోటి భూపాలకునే లెక్కసేయవుగా! ఎదురువచ్చి గౌరవింపవు సరికదా సమీపించి వేడికొన్నను మాటాడవా ! అంతకనులుమూసికొనిపోయిన వేఁయని యేమేమో గర్వోక్తులాడి తిరస్కరించి చచ్చినపాము నొకదానిం దెచ్చి యాముని మెడకుఁ గంఠహారంబుగాఁ జుట్టబెట్టి మరలిపోయెను

ఆవిషయము యావత్తుగాంచి తన్మునిశిష్యులు దవ్వున నొక్కెడ నున్నశృంగి మునికడకుంజని " శృంగిమునీంద్రా !

నీజనకు మెడనెవఁడో పుడమిఱేఁడు సర్పశవముం జుట్టివెళ్లె,, ననిచెప్ప నాతఁడు కోపావిష్టుండై యోర్వలేక "యాదుష్టనృపాలుండు వారముదినములనాఁటికి సర్పదష్టుండై మరణించుఁగాక,, యని శాపమిచ్చె. తండ్రివిని యహంకారము తగదనిమందలించెఁగాని "నోరుజాఱినఁ గాలుజాఱినఁ దీసికొననేర,, రన్నట్లు మాటజాఱినందున శాపముతప్పకపోయె

పరీక్షిత్తావార్తదెలిసికొని రాజ్యంబు సన్యసించి ప్రాయోపవిష్టుండై సముద్రమధ్య ప్రదేశంబున సౌధంబునిర్మించికొని యందుండి శుకయోగీంద్రుచే భాగవత కథాశ్రవణంబు సేయుచుండెను. ఏడవనాఁడు మృత్యుదేవత యొకనిమ్మపండులోఁ బ్రవేశించియుండె. దానిని రాజు మూర్కొనుటకు ముక్కువద్దఁ బెట్టుకొనునంత సర్పరూపముగా బయల్పడి కఱచి చంపెను. అవురా ! విప్రశాపం బెంతయమోఘమైనది ! రాజగర్వం బెంతహాని తెచ్చినది!!.

గీ॥ తామసంబును గర్వంబుఁ దగదు నరుల
కవియె భీకరశత్రువు లరసిచూడ
మునుపరీక్షితుఁ డందుచే మోసపోఁడె
మృతఫణినిదెచ్చి మునివరు మెడనువైచి..

౨ అశ్వత్థామ.

నూటుగురు సోదరులు సర్వసైనికులు సమరమునసమసిరమీఁదల శాత్రవస్తోమ భీముండగు భీమునిచేఁ దొడలువిఱుగఁగొట్టంబడి మరణావస్థయందున్న దుర్యోధనున కభీష్టంబీ

ర్ప నశ్వత్థామ నిశీథినీసమయంబున శిబిరములలో నిద్రించుచున్న ద్రౌపదీపుత్రులతలలు తఱిగి ధార్తరాష్ట్రునకుం జూపనతండు పరమానందముతోఁ బ్రాణములువదలె.

ద్రౌపదికడుపుచిచ్చునంబడి కడిందినిట్టూర్పుపొగలెగయ వగచుచుండ నచ్యుతుఁడూఱడింపఁగడంగి “పాంచాలరాజపుత్రీ! హరిహయహరిహరాదులు నిరోధించినను, బంచభూతంబు లాక్రోశించినను, ధర్మరాజప్రముఖులు విరోధించినను మిన్నువిఱిగి మీఁదఁబడ్డను వెనుకంజవేయక శిశుహంతయగు నశ్వత్థామ న్నొదకిపట్టి యరదంబుకంబంబునంగట్టి యీడ్చుకొనివచ్చి యిపుడు నీకట్టెదుటం బెట్టి తలగొట్టెద. తద్రుధిరప్రవాహంబున మజ్జనమాడి పుత్రశోకసంతాపం బార్చుకొందువుగాక,, యని పార్థసారథిప్రేరేపిత రథం బెక్కి దిక్కులునగలశంఖంబు పూరించి పార్థుండు బయల్వెడలె.

గురుసూనుండు తత్సమాచారమెఱింగి ప్రాణరక్షణార్థము బహుదూరము పరుగువాఱఁగాని బీభత్సుండు సార్థకాహ్వయప్రకట నంబొనరించుచు వెంబడించెను. ప్రయోగంబకాని యుపసంహారవిధి నేర్వకున్నను సాహసించి యశ్వత్థామ బ్రహ్మాస్త్రమువదలెను. శౌరియనుమతంబు వడసి ప్రతిబ్రహ్మాస్త్రంబేసి యర్జునుండు దానినిసంహరించి గురుసుతుంబట్టికొని పాశబద్ధుంజేసి తోడ్కొనిపోయి ద్రౌపదిముందటఁ బెట్టె.

తద్గురుపుత్రు ద్రుపదపుత్రిగాంచి కాన్పువగపొగలడర వెచ్చనికన్నీరు మున్నీరుగాఁ గార్చుచు తండ్రీ! గురునందనా సకలధర్మజ్ఞుండవు. గురుపుత్రుండవు సద్విప్రుండవు నిద్రావస్థయందు మునింగియున్న చిన్నబిడ్డలం జంపంజెల్లునే పసికూన

లకుత్తుకలుకత్తిపట్టి పఱపఱంగోయ నీచేతులెట్లాడెనే! నీగుండెలెటులాడెనే!,, యని కరుణారసపూరిత మృదూక్తులతో బుద్ధిసెప్పి పాండవమధ్యముఁగాంచి “ప్రాణేశ్వరా! వీనిటఁ ద్రుంచినచో నాబుడుతలకై నేనెట్లాయుల్లో వీనికై వీనివీరమాతయు నాక్రందించుటసిద్ధంబు; కావున శిశుపాత్రుండైనను వీనిని శిక్షింపక రక్షింపవేఁడుచున్నదాన,, ననిపల్కెను. ఆమెధర్మస్వభావమునకు ధర్మరాజాదులు సంతోషితస్వాంతులై కొనియాడిరి. సతీతిలకంబుకోరినవడువునఁ గఱియుఁ గరుణించియూరకుండె. అంతయుగాంతాంతకక్రోధజ్వలనకణంబులు తీక్ష్ణదృక్కోణంబులఁ గురియుచు బకాంతకుండు “ఏమేమీ! ఈపాపిని! ఈకులద్రోహిని! ఈశిశుహంతకుని నింకనురక్షింతురే! ఈదుష్టబ్రాహ్మణుండు క్షమాపణార్హుండే మొదలింటినుండియు మీకృపాకలితవచోబంధనంబుచేతనే గదాయింతకాలము నాచేతిగద నిరాహారవ్యథపాలై యుండనయ్యె,, ననిమూషికశాబకంబుపై కుఱుకు బిడాలరాజంబుపగిది ద్రోణిపయిం బడ ద్రౌపదియు గదాగ్రజుండును నాఁగినివారించిరి.

కృష్ణాజ్ఞానుసారియై జిష్ణుండు నిజప్రతిజ్ఞాభంగము కానోర్వక గురుసుతుని శిరోజములు ఖండించి శిరోరత్నంబపహరించి “చిరకాలజీవివై బ్రదుకుపో,, మ్మని పురంబువెలుపలికిఁ ద్రోచివైచె. నిస్తేజుండై ద్రోణజుండు తపోవనంబునకరిగె.

గీ॥ మనకునెంతేని కీడొనర్చినను బరునిఁ
జంపకయ విడుచుటె సద్యశంబుచూడ
శిశువులందున్న భర్తచేఁ జిక్కియున్న
ద్రౌణిఁగావంగ గోరదే ద్రౌపదికృప.

౨ ద్రోణుఁడు.

భారతయుద్ధమున దేవవ్రతునసంతరము సర్వసేనాధిపత్యము నిర్వహించినవాఁడు ద్రోణుఁడు ఇతఁడు భరద్వాజుని కొమరుఁడు. భరద్వాజుఁడు పాంచాలరాజవంశపురోహితుఁడు పాంచాలాధిపుఁడు పృషతుఁడు వేఁటకుఁబోయి యగపడిన మేనకను వరించి ద్రుపదుఁడను కుమారుంగని పుత్రకను డౌ భరద్వాజునకుఁ బెంపనిచ్చి పురికిఁజనియె ద్రోణద్రుపదులొకగంచమునఁ దిని యొకమంచమునఁబండి పెరిగిరి. అగ్నివేశుండను ముని యొద్ద విద్దెలెల్లనభ్యసించిరి. తండ్రిపంపున యువరాజుగాఁబోవుచు ద్రుపదుఁడు బాల్యమిత్రుఁడౌ ద్రోణునితో „నేను రారాజుగానైనపుడు నాతోపాటు భాగ్యభోగ్యంబులనుభవింపర„ మ్మని చెప్పి గుర్వాశీస్సులు మిత్రాలింగనము వడసిపోయి రాజ్యము సేయుచుండెను.

ద్రోణుఁడు పరిపాటి విద్యలెల్ల నభ్యసించి పరశురామునివలన నస్త్రశస్త్రప్రవరంబులు మంత్రపూర్వకంబుగాఁ గయికొని యస్త్రగురుఁడనుబిరుద మొంది కృపుని సోదరి కృపిని ధర్మపత్నిగా నొంది యశ్వత్థామ యను పుత్రరత్నంబుఁ గాంచె. దానగ్రహణము ధర్మహానిగా నెంచి ధనికులఁ జేరి యాచింపనొల్లక దారిద్ర్యమనుభవించుచుండె ఒకనాఁడు తోడనాడుతోడిబాలు రావుపాలు త్రావుటగని ద్రౌణి బాల్యచాపలంబున పాలు దెమ్మని పట్టుపట్టెను. చెడి చెలికాని యింటికిఁ జేరవచ్చునను న్యాయమ్మునెన్ని దారపుత్రులతో భారద్వాజుండు బయలుదేఱి పాంచాలపురి సేరి ద్రుపదరాజుకడకు జని „నీ బాల్యస్నేహి

తుండను ద్రోణుండను విప్రుండ„ నని తెలుపునంత రాజ్యగర్వాంధుండైన పృషతపుత్రుండు పేదపాఱునకు శ్రీపార్థివునకు మిత్రత్వమెటుసమకూడు నీవునా బాల్యసఖుండవుకాఁడవా సమతనూని స్వార్థపరత్వము వెల్లడించి నాయిల్లుగుల్లసేయవచ్చిన మాయకాఁడవు పొమ్మని తిరస్కరించి తూలనాడఁ బరాభూతుండై నోరెత్తక తత్తఱము సకళత్రపుత్రుండై బయలువెడలి సుక్షేత్రంబగు కురుక్షేత్రంబున రాజకుమారులకు విలువిద్య నేర్పుచున్న కృపాచార్యునొద్దకుఁ బోవఁదొడంగె. ఆత్మవయస్యుని ప్రల్లదపుంబల్కులు హృదికిఁ గడింది ముల్కులుగ నాటుటంజేసి కలంగియలంగి యయ్యెడ మిబడుగగు పుడమిజేజేలమిన్న బన్నముపడియుఁ దొలినుడులబలిమి కలిమింగడిమిపిడుగయ్యు సర్వనాశంబుగ నాయఖర్వగర్వని శపింపక బుద్ధిఁ నెప్పనెంచి శాంతము సర్వగుణభూషణమ్మని లోకమ్మునకు బోధింపనూరకుండె.

అట్లు ధనుర్గురుఁడు కరిపురప్రాంతము సేరునప్పటికి సాయంబుగానున్నదని సూచించుచు సాయంబవుటయుఁ గౌరవబాలకులు నూటయేవురు వెలుంగు బంగరుబంతితోఁ జెలంగుచు నాటలాడుచుఁ బురబాహ్యవిశాలప్రదేశంబుననుండిరి. అక్కందుకంబెగిరి చేరువ నూతంబడి చేతఁ జిక్కమికెక్కుడు పొక్కి యొక్కుమ్మడి మెలుంగులెత్తి యంగలార్చుచు బావిచుట్టు ప్రదక్షిణంబులొనర్చి కలంగి మా బంగారుబంతి పోయెతేయని దానిని దొంగలించూడుక్కలఁ దొంగిలొంగి చూచుచుఁ జెలంగి తప్పెటలు గొట్టుచు వెరవుమాలి గడుంగడుం గలగుండుపడుచుండిరి. ద్రోణుఁ డంతటఁ జేరి వారియా

శయమెఱింగి వారియాశంబుబరంగుకూపంబున మెఱుంగులీను పసిఁడి బంతికిఁ బుంఖానుపుంఖంబుగాఁ బ్రదరంబులు ప్రయోగించి బాణరజ్జువుదగిలించి జలంబులనుండి తొలఁగించి చలంబున వెలువరించి దానిని వారికొసంగె. చింతించువారంత నావంతమాని వింతపూని వాని కెంతయు మ్రొక్కి సంతసమున గంతులిడుచు ముందుపోయి యయ్యుదంతమంతయుఁ దాతకుఁ దెల్పిరి. సరిత్తనయుండును తత్ప్రోక్తదండగుచు సత్తముని మహత్త్వమునకబ్బురమంది యెదురేగి సముచితపూజలొసంగి తోడ్తెచ్చి యొసంగిన ప్రీతితో నబ్బాలురకు బాణవిద్య గఱపనిలిపె.

ద్రోణుఁడు శిష్యులకెల్లరకు విలువిద్దెపూర్తిగా నేర్పి గుర్వభీష్టమీడేర్చువారెవ్వరో వేవేగపోయి యభ్యస్తాశుగ విద్యాప్రభావంబు మెఱయ బృషతుపట్టిం గట్టితెచ్చి నాకప్పెదుటఁ బెట్టుఁ,, డనుచుబిట్టురయంబునఁ గౌరవశూరమ్మన్యులు, ధార్తరాష్ట్రులు నూర్వురు నొండొరులను మించిచని ద్రుపదనిశితప్రదరావిద్ధాంగులై పరాభవానలసంతప్తాంతరంగులై మఱలివచ్చిరి. అంతనర్జునుండొక్కరుండ యరిగి యనాయాసంబుగాఁ బాంచాలపతినిఁబట్టి కట్టితెచ్చి గురునెదురఁ బెట్టి కృతార్థుండయ్యె. గురుండు ద్రుపదభూవరునకు సూటిపోటు మాటలు నాఁటి గరువంబుడిపి విడిచిపుచ్చె

తదనంతరము ద్రుపదుండు దురంతపరాభవమగ్నుండై ద్రోణప్రత్యర్థియై సంతానార్థియై తపంబొనర్చి శివునిచేవరంబంది యగ్నికుండమునుండి కవ్వడినివరించుకన్యను ద్రౌపదిని,

ద్రోణునిఁజంపు పుత్రునిధృష్టద్యుమ్నునిఁ బడసె. కృష్ణవర్ణయగుటచేఁ గృష్ణయనియు యజ్ఞసంభవయగుటచే యాజ్ఞసేనియనియు ద్రౌపదినామంబులంది స్వయంవర సమయమున మీనయంత్రంబుగొట్టిన కిరీటినిఁ జేపట్టె.

కౌరవమహారణంబున నైదుదినంబు లవిచ్ఛిన్నవిక్రమక్రమంబున ద్రోణాచార్యుండు దురంబుసల్పియవిజయవిజయార్థము పార్థసారథి ప్రేరితుండైన ధర్మజునోట వెల్వడిన „ నశ్వత్థామ హతఃకుంజర ,, మ్మను సంత్యవర్ణావ్యయావ్యక్తతాధర్మద్వ్యర్థశబ్దంబు దారుణంబై శ్రవణపుటదారణంబై వీతెంచునంత నేకప్రేమైకపుత్రమరణ వార్తాహతిని హృదయంబవియ నస్త్రశస్త్రంబులుడిగి సోలి నేలఁగూలె. వెనువెంట నమృత్యువుగా వేచియున్న ద్రుపదసూనుండు ద్రోణుంగదిసి కఱకుంగత్తిని గుత్తుకపఱపఱంగోసి ప్రాణముదీసి శత్రుసూదనుండై తండ్రికిఁ బ్రియముగూర్చె.

గీ. బాల్యమిత్రుని మఱపొందఁ బాడిగాదు
కనులు మూయంగరాదుసూ కలిమిగలుగ
రాజ్యగర్వాంధత ద్రుపదరాజు ద్రోణు
మఱచుటనుగాదె పరిభవమగ్నుఁడయ్యె.

౬ స్యమంతకమణి.

తపస్సంపత్తుచే సత్రాజిత్తు జగచ్చక్షువారాధించి స్యమంతకంబను మణిరాజమునార్జించె. దానింగంఠాభరణంబుగా ధరించుకొని యొకనాఁడాతఁడు ద్వారకాపురవీథి విహారము

సర్పంబోయె. పౌరులుగాంచి భాస్వంతుండు భువిని విహరింప విచ్చేయుచున్నాఁడని పరుగుపరుగున వాసుదేవుకడకుంజని యావార్త నెఱింగించిరి. శ్రీకృష్ణుండు మహాశ్చర్యమగ్నుండై యభిముఖుండైపోయి „సత్రాజిద్వరాభిఖ్యా! యార్యముఖ్యా! నీకీమణి యెట్లులభించినది?,, „బహుకాల తపంబొనర్చి మిత్రుని మిత్రునిగాఁ జేసికొంటిని. అతండు మదీయవర్తనంబునకు మెచ్చుకొని పద్మినీకాంత ప్రభాసంపన్నంబయిన నాయీమణిగానుకగా నొసంగె,, „ఆహా! ఏమీ! నీపూర్వపుణ్యము. జక్కులతేఁడు ముక్కంటింబలె శతపత్రమిత్రుని మిత్రునిగాఁ గాంచితివి. ఈదివ్యమణి ప్రవేశమైనది మొదలు నీగృహము పావనంబై యుండవచ్చు. శుభములకు జన్మస్థానమై యుండనగు,, „కృష్ణా! సందేహమేమి. మన్మనోవిచారతమఃపటలంబు తొలంగుటయేగాక మిత్రమణివలనఁ బ్రతిదినము నెన్మిదిబారువుల భర్మంబు లభించుచున్నయది,, „ఇదిగాన యాదవప్రభుమందిరంబున వసించినచో దేశారిష్టంబులెల్లందొలంచి దేశజనక్షేమకరంబయి లసియించు. ప్రభాసంపత్తిగల వస్తువు ప్రభువుల కొసంగుట రాజభక్తుల లక్షణము సర్వజనశ్రేయంబు గోరుట విఖ్యాతిగాని స్వకీయశ్రేయసముంగోరుట యశఃకామబుద్ధికా,, దనవుడు మణినిచ్చుటక్కొనక కృష్ణునిఁదిరస్కరించి సత్రాజిత్తు స్వగృహంబుంజేరె.

సత్రాజిత్సోదరుఁడగు ప్రసేనుండొకనాఁడు తన్మణ్యలంకృతగ్రీవుండై మృగయావినోదార్థియై సాంద్రారణ్యమునకేగెను. అటనొక పంచాననంబు వానింబంచత్వంబొనరించి

మణింగొనిపోయె. దానింజాంబవంతుండు జయించి మణిసమేతుండై నిజగుహాంతరాళంబున కరిగె. అరిగిజాంబవతియను తనపసిబాలిక తొట్టెపైఁగట్టె. బహుళతిమిరాకరమైన యాగుహాభ్యంతరము తన్మణిఁజేసి ప్రభావంతంబై యొప్పుచుండె.

అనుజుండేవేళకు నిలుసేరమింజేసి వగచుచు సత్రాజిత్తుండు నాటికృష్ణుని ప్రసంగము స్మృతికిందెచ్చికొని „స్యమంతకమణి కంఠాభరణుండైన ప్రసేనుని నాముద్దుతమ్ముని మణికోసము వనమధ్యంబున వనమాలివధించె,, నని వెల్లడించి లోకాపవాదము కలిగించె. కొందఱు „వెన్నదొంగ! దొంగలమేటి ఆచోరత్వ ముగ్గుపాలనాఁటినుండియు నలవడినది. ఈనాఁడు మానునా!,, యని శంకించుచుండిరి ఆవృత్తాంతము చారులవలనవిని చక్రపాణి „నిష్కారణము నిందపాలవుచుంటినే దీనిన్మాపుకొనిమొదల శాశ్వతదుర్యశంబు నాటిల్లు,, నని చింతించి పౌరశిఖామణులం దోడ్కొని ధనుర్బాణతూణీరధరుండై ప్రసేనుఁడుపోయిన మార్గముంబట్టి వానిఁగానంగాన కుంజనెను.

ఆబాట పోనుబోను ఘోరాటవిం బ్రవేశించె. ఒక్కచో మృగసమూహములు నానాముఖంబులై పరువులెత్తినట్టు లడుగుల జాడఁగాన్పించె మఱికొంత దవ్వరుదేర బీభత్సాకారకుణపంబొకటి పడియుండుటంజూచి పౌరులచే „ఇది ప్రసేనుని మృతకళేబర,, మ్మని నిరూపణమ్మొనరించి పంచాస్యపాదసంజ్ఞలంగని సింహము ప్రసేనుంగనిమి మణినపహరించి చనియె,, నని యూహించి పదముల గుర్తుంబట్టి మఱికొంత దూరమరిగె. అచ్చట హర్యక్షమ్మొకటి మరణించియుండె.

జాంబవంతుని యనుగుల జూడగానిపించె. భల్లూకపతి తన్నృగరాజున్నడిపి మణింగొనిపోయెనని యెఱింగి యాత్రోవననుసరించిపోవుచు గొప్పగుహాయగపడె. పౌరులంబయటనిల్పి లోపలికిం జని జాంబవంతునిపట్టి తొట్టెపైఁ గట్టఁబడియున్న మణిఁ దీసికొనంగా గాఢాంధకారభీతిం జెంది దాదియు బిడ్డయు గోలపెట్టిరి!

ఎచ్చటనో లోపలనున్న భల్లూకరాజు పరుగునవచ్చి కృష్ణుండని యెఱుఁగక కలియఁబడి యిర్వదెన్మిదహోరాత్రములు ఘోరముష్టియుద్ధమాచరించె. సర్వశక్తిమంతుండగు రమాకాంతునకుఁ గ్రమక్రమముగా జాంబవంతుం డోటువడి హరియని యెఱింగి దూరవిచారశూన్యత్వమునకు క్షమింపవేఁడికొనుచు మణిని బాలికామణిని బహూకరించెను.

అంతట సపరివారుండు పురంబుసేరి సత్రాజితుని బిలిపించి వృత్తాంతంబు సవిస్తరంబునుడివి మణినొసంగె. ఆతండు వ్యర్థముగా విచారదూరబుద్ధితో నిందించినందునకు బహుపశ్చాత్తాపచిత్తుండై తనమణిని "సత్య" యను బాలికామణిని గానుకగానొసంగి క్షమింపఁ బ్రార్థించె కృష్ణుండు స్యమంతకమణిని విసర్జించి యనుగ్రహంబున వానిబాలికామణిని మాత్రముపరిగ్రహించె.

వె. దూరదృష్టిమాని దూఱరాదొరులను
మానసంబుననను మానమున్న
మణినిఁ గూర్చియరక మాధవుఁ దూఱి
త్రాజితుం తగనఁడెడు పనుమిపుల

౧౦ కాళియుఁడు.

అన్వర్థకాభిధానముతో నలరారురత్నాకర ద్వీపంబును సహస్రద్వితీయాభోగభోగీంద్రుండైన కాళియుండు సహస్రఫణాద్వితీయుఁడై పాలించుచుండెను కాద్రవేయకులోగ్రశాత్రవతార్క్ష్యంబు నాగాంతకనామసార్థకంబుగా సర్పముల నెల్లం బోరిగొనుచుండుటచే దర్వీకరతండంబెల్ల వానికి భయంపడి ప్రతిమాసపక్షంబున గౌరవపూజాపురస్సరంబుగ గరుడబలికై మద్రసోపేతభక్ష్యాన్నము లొకచెట్టుకడఁ బెట్టుచున్నయవి. రాజ్యభోగగర్వాంధుండై గరుత్మంతునిఁ దిరస్కరించి యాబలియన్నము గాళియుండు తానపహరింప నారంభించెను. సర్పనాశంకరుండగు గరుడుండు ప్రళయకాలాంతకమూర్తియై కాళియునితోఁ బోరి జర్జరితఫణావళిం జేయఁదొడంగ నంత నిలువలేక యహివిభుండు సకళత్రుండై కాళిందీనదిం జొచ్చెను పూర్వశాపప్రభావంబుచే నాతరంగిణిం జేరుటకు విష్ణురథునకు వీలుచిక్కక యూరకుండెను.

ఎచ్చోట నున్నను నైజగుణంబులు మాఱవు గావునఁ గాళియఫణీశ్వరుండు తన్నదీజలంబంతయు క్ష్వేళంబు గ్రక్కి మిక్కిలి విషపూరంబుగానొనర్చెను. ఆనీరంబులం గ్రోలిన పశుపక్ష్యాది సర్వజంతువులు సమయుచుండె. మండువేసవియై యెచ్చటను నీరుగానరానందున నాయమునానదీజలమ్ములం గోరినందున గోపాలురు గోవులందోలిరి. పిపాసాతురగోగణం

ల్లె నానీరంబులం బానముచేసి శీఘ్రమే మూర్ఛాక్రాంతంబై యిలంగూలె. గోపబాలకులావిపరీతంబుగాంచి తత్తరపడితత్క్షణంబునం బరువిడి నందనందనునకుం దెల్పిరి అతండప్పు పంచవర్షప్రాయుండైనను సర్వదేవగణధ్యేయుండును వశీకృతసృష్టిస్థితిలయాదిసామర్థ్యమాయుండు నప్పటచే మందస్మితవదనారవిందుండై గోవిందుండు గోబృందంబుం జేరి చూచి బహువిచారమగ్నుండై సుధారసప్రవాహప్రతిమాన మురళీగానసంజీవనీప్రయోగంబునం జేసి కదుపులం గాపాడి మహోగ్రమూర్తియై తత్సూర్యతనయానదిం దుమికి కాళియుం డున్న నాగలోకముం జేరె. దరినున్న గోపడింభకులాతని మహాసంకల్పం బెఱుంగంజాలక "కృష్ణుండు కాళిందీనదిలో మునింగె" నని తలంచి సవిచారమనస్కులై నందయశోదాదులకడకుం బోయినుడివిరి. వారెల్లరు త్రాళ్ళు, పగ్గములు, గడలు, బడితలు పట్టుకొని విలపించుచు వేవేగ వచ్చిరి. అప్పటికి శ్రీకృష్ణుండు కాళియుని నీటిపైకీడ్చుకొనివచ్చి పడగలపైని దన పవిత్రపాదశతపత్రంబులు మోపి యుద్యత్తాండవకేళిసల్పిసల్పి యొక్కక్షణమాత్రము విశ్రాంతికై యూరకుండెను. తల్ప్రాణము లోకకువచ్చి యాపాము వానిం జుట్టుకొనియుండెను అదిజూచి నందగోపాదులు "చిన్నికృష్ణా! సర్పదష్టుండవై మృతిం జెందితివా! ఆపాము మృత్యువు మమ్మేల గ్రహింపదో! నీముద్దుపల్కు లింకెట్లు విందుమో అయ్యో! అయ్యో! యని విచారగ్రస్తచిత్తులై శోకింపం జొచ్చిరి

అప్పుడు కాళియునిభార్యలు మంగళహారతులుపూని భర్తృఫణామేయ ప్రవత్కీలాల ప్రవాహపూరితంబై శోణనదినాఁ బరంగునాయమునాస్రవంతిపైకి వచ్చి శోకాకులమానసంబులతో "సర్వలోకదీనావనా! కృష్ణా! మాకుం బతిభిక్షపెట్టి రక్షింపవే" యని యనేకవిధంబుల నుతింప దుష్టశిక్షణ శిష్టరక్షణబిరుదాంకితుండగు నచ్యుతుండు దయామయచిత్తుండై తద్వరంబిచ్చి కాళియుని విడిచి "ఇంక నీ వీమడుగు నుండి బయలువెడలి నీయంతరీపంబున కేగి సుఖముండుము నాపాదంబులు నీపడగలపై నానవాలుపడి యుండుటంజేసి గరుడుండు నిన్ను బాధింపఁడు పొమ్మ్మని పంపి యానదిలో స్నానమాడి పూతజలంబులు గావించి నందనందనుం డానందంబుతో సుఖాలాపంబులతో నిలుసేరె. ఆహా! శరణాగత శత్రురక్షణబుద్ధి యెంతగొప్పది.

కాళియుండు తన్నదీజలంబులం గొంతకాలంబు వసించుటచేత నే కాక కళిందాద్రిసంజనిత యగుట "గాళింది" యని యమునకుఁ బేరు వచ్చె నని కొందఱందురు. కృష్ణపాదములు గల సర్పంబు లన్నియుఁ గాళియునివంశంబులోనివే యని ప్రసిద్ధి.

ఆ. వె. ఎంతశత్రుఁడైనఁ జింత నొందుచుఁ దన్ను
శరణుఁ జొచ్చెనేని చంప రాదు
కాళియాహిఁ ద్రొక్కు ఘనుఁ కృష్ణుఁడు నాగ
కన్యకలు స్తుతింపఁ గావ లేదె.

౧౧ కుచేలుఁడు

కుచేలుఁడు కడుఁ బేదవాఁడు బహుసంతానవంతుఁడు. భార్యసుశీల కూడుగుడ్డలకు బీదరాలైనను సుగుణసంపత్తియం దగ్రగణ్యురాలు "కలిగిన కాపురము గాడిదయైనం జేయు, బీదతికము లోనై చూడవలెఁ బెండ్లముపతిబత్తి" యని మన పెద్దలాడునట్లు తత్పతివ్రతాశిరోమణిం జూచినవా రప్పుడు మిగులఁ బొగడుచుండెడువారు. కంచములకు మాఱుగా నింట గుంటలు త్రవ్వి యందు గంటెఁడు గంటెఁడు వంతున గంజిఁ బోయఁగా బిడ్డలు ద్రావుచుండువారు. ఒక్కొక రోజున నాగంజియు లేక నకనకలాడుచు మాతను బీడించుచుండెడివారు. కుచేలుఁడు పరమభాగవతోత్తముఁడు. యాయావరవృత్తి కుటుంబపోషణ సలుపుచుండెను. దొరికిన దానితో సంతృప్తిపడుచు సంసారతాపత్రయము మంతగా మనస్సునఁ బట్టించుకొనక భగవత్స్మరణంబుతోఁ బ్రొద్దుపుచ్చుచుండును. జీర్ణపరిధానధారి గానఁ గుచేలుం డనిపరఁగె.

ఒకనాఁడు వానికులకాంత యత్యంతచింతాక్రాంతస్వాంతయై "ప్రాణనాథా! బిడ్డలగోరములు చూడలేకున్నాను. గంజినీళ్లయినం బోసి యాఁకటిబాధ మాన్పఁజాలకున్నాను. మనదారిద్ర్యవేదనాంబుధికి దరి లేకున్నది. ప్రాణేశ్వరా! ఎన్నాళ్ళని యీఁదగలము! మనోనాయకా! ద్వారకాపురవాసి యగుకృష్ణుండు మీకుబాల్యస్నేహితుం డనిచె

ప్పుచుందురుగదా! చెడిచెలికానియింటికిఁ జేరుమన్నట్లు వానికడకుఁ బోయి కలిమిం గోరి కన్నబిడ్డలం గావరాదా! ఆతండు సమస్తైశ్వర్యసంపన్నుండు లోకరక్షణార్థము జనించిన భగవంతుఁడు, దీనజనావనపరుండు, భక్తవత్సలుం డని మీ కోటిపురాణవేత్తలు స్తుతించుచుందురు. మనకష్టంబు లీడేర్పఁజూడఁడా" యని యనేకవిధముల ప్రార్థించి "వృద్ధులయొద్దకును, బాలురయొద్దకును, వనితలయొద్దకును, ప్రభువులయొద్దకును, రిక్తహస్తులై పోరా" దనుధర్మంబు దెలిసి మూఁడేండ్లనాఁటిముక్క యడుకులు మూఁడుగుప్పిళ్ళు పైమీఁది చింపిరిగుడ్డకొంగునం గట్టి కుచేలునిఁ గృష్ణునియొద్దకుఁ బంపెను.

ద్వారకకుఁ బోవుచు మార్గమధ్యంబునఁ గుచేలుండు మదిలో నిట్లనుకొనఁజొచ్చె "బాల్యస్నేహము కృష్ణునకు జ్ఞాపకముండునా! నన్నుఁ గాంచి గారవించునా! ధర్శన మిచ్చునా!" యని చింతించుచుఁ దత్పురంబు చేరెను. కృష్ణహర్మ్యద్వారపాలుఁడు వానిం జూచి యావత్తువృత్తాంతం బడిగి యెఱింగి లోపలికేగి "చిన్ననాఁటిచెలికాఁడఁట, కుచేలుండఁట ఇపుడు మీదర్శనార్థము వచ్చె" నని శ్రీకృష్ణునకు విన్నవించిరి. బంగరుఁ దూఁగుటుయ్యెలపై రాధారుక్మిణీప్రముఖకాంతామణులతోఁ దనరి చతురంగపాళి యాడుచున్న యాకాళియమర్దనుండును గొబ్బున డిగ్గి యర్ఘ్యపాద్యద్రవ్యములను భార్యలచేఁ బట్టించుకొని యభిముఖుండై పోయి సింహద్వారంబుకడ నున్న

స్నేహితుని సంపూర్ణకృపారసదృక్కులతోను, సాదరామృతవాక్కులతోను సర్వవిధపూజాద్రవ్యంబులతోను దన్పి యాలింగనంబు చేసికొని యానందబాష్పమ్ములు కురిసి సవినయంబుగాఁ దోడితెచ్చి తనయంతిపురమున నుచితాసనాసీనుం గావించి కుశలప్రశ్న సేయుచుండఁగా. రుక్మిణీసతి వింజామర వీచుచుండె. కృష్ణుండు "మిత్రమా! చిన్ననాఁడు మనము సాందీపునికడ విద్య నభ్యసించునపుడు నీదేహము సువర్ణచ్ఛాయకుఁ దీసిపోకుండునది కోమలావయవములు నిగనిగలాడుచు ముద్దు గొల్పుచుండెడివి ఇప్పుడు వయోవృద్ధవాటం జేసియో యెడలు వాడిపోయినది! నాకోస మింతదూరము నడిచి వచ్చుటంగాఁబోలుఁ బాదకంజంబులు కందిన" వని సప్రేమవచనంబు లాడుచు భర్తపరాధీనుం డగుపద్మాక్షుఁడు వాని శరీర మాపాదమస్తకము తనకరంబులం బుడికియుఁ బట్టుచుండెను. తదానందమగ్నుండై కుచేలుఁడు తెచ్చినయడుకుల నిడుటమఱచిపోయినను నవనీతచోరుఁ డామూటవిప్పి రెండుగుప్పిళ్ళు నోటఁబోసికొని మూఁడవగుప్పిటికి సిద్ధపడ రుక్మిణి పతిహస్తంబు పట్టుకొని "నాథా! మొదటిగుప్పిటితో దారిద్ర్యవిచ్ఛేదనం బొనరించి రెండవగుప్పిటితో సమస్తైశ్వర్యంబు లొసంగితివి; మూఁడవపిడికిటియడుకులు గూడ భుజించి కుచేలునింట నాఁడు బాణాసురునింట నుమామహేశులబలె మనము ద్వారపాలురమై యుండ నిశ్చయించితివా! భక్తవత్సలా! నీకిది న్యాయమా" యని వారించె

తదనంతరము కుచేలుండు కృష్ణునింట నాఱునెలలు వింతవింతవిందు లారగించి సకలసత్కారములు వడసి వీడ్కొని నిజగృహంబు సేరవచ్చుచు "మఱచితిఁగదా వెళ్ళినపని! భక్తవరదునకు నాలేమిడిం దెల్పి రక్షింపు మనకపోతినిగదా" యని చింతించుచు నిజభవనముం జొచ్చెను. ఎక్కడఁజూచినను బూలతోఁటలే ఎయ్యెడఁగాంచినను సౌధహర్మ్యతతులే కీరశారికాదివినోదములే నవరత్నఖచితసింహాసనములే దాసదాసీజనములే. అప్పుడు కామితవరప్రదాయియగు కమలనేత్రుని కటాక్షవీక్షణమహిమంబుగదా తన యైశ్వర్యమ్మునకు మూలమ్మని సంతోషించుచుండ సతీమణి సకలభూషణభూషితయై రమాదేవివలెను, బుత్రులు లక్ష్మీపుత్రులవలెను నెదురువచ్చి పూజానమస్కారములతోఁ దోడ్కొని వచ్చిరి. మహాసంపన్నుఁడైనను గర్వింపక మఱింతభక్తితో భగవంతునిఁ గొల్చుచుఁ గుచేలుండు సుఖించె.

ఆ. వె. ధనము బలము గలిగి తానుచ్చదశ నున్న
సఖునియందుఁ బ్రేమ సరసుఁ డుంచు
నడుకు లందినిర్ధనార్తిని హరియించి
యల కుచేలుఁ గృష్ణుఁ డనుప లేదె

---

౧౨ నృగమహారాజు

పూర్వకాలమున నృగమహారాజు భూమిని బాలించుచుండెను. దానధర్మములు నిరంతరము చేయుచు మహాదాత

యని పేరుపడసె నిత్యము దేశదేశములఁ బీదలు వచ్చి యీప్సి
తంబులంది సంతుష్టిఁ జెంది వెళ్ళుచుండ్రు. ధర్మశాస్త్రవిధి
ననుసరించి రాజ్యముమీఁద వచ్చుసాలుసరి రాఁబడిసొమ్ములో
షోడశాంశము దానధర్మములకును నర్థభాగము రాష్ట్రజనము
ఖ్యకార్యనిర్మాణములకును శేషించినది చతురంగబలపోషణ
మునకును స్వకుటుంబరక్షణమునకును వ్యయపఱచుచుండుట
వలన నామానవపతికిఁ గొఱంత లేకుండెను. సకలజనులు మతా
చారకులాచారములప్రకారము నడచుకొనుచుండుటను ప్రతి
మానవునకు జీవనోపాధి కిబ్బంది లేనందున దొంగలభయము
ను, ప్రతిజనుండును నారోగ్యపద్ధతుల నెఱింగి వర్తించుటవలన
దేహజాడ్యపీడలును, ప్రతిపురుషుఁడు ప్రతిస్త్రీయు విద్యాసం
పూర్ణముగ నభ్యసించుచున్నందున జగడములును నా రాష్ట్ర
మందెచ్చటను గాన్పింపవు.

ఒకనాఁడు గొరిజలకును గొమ్ములకును బసిండితొడు
గులు గలధేనువులను రాజు దానమిడెను. విప్రు లనేకులు
దానగ్రహీతలై దాతకు వేదవిధ్యుక్తాశీర్వచనంబు లొసంగి
దాతయుదారగుణంబును మెచ్చుకొంచు వెడలిపోయిరి. అందుఁ
గశ్యపుం డనునొకవిప్రుండు గలండు. తనయావును దూడను
దోల్కొనిపోయి యింటిముంగిటఁ గట్టివైచెను. క్రొత్తస్థల
మౌటచే నాగోవు వత్సంబుతోఁగూడఁ గట్టుత్రాడు త్రెంచు
కొని తనరాజుమందలోఁ గలిసియుండె. మఱొకప్పు డాధేను

వును గుర్తింపఁజాలక మఱొకబ్రాహ్మణునకు రాజు దాన
మొసంగె. కశ్యపుఁడు తనధేనువును వెదకుచు దేశమెల్ల ద్రిమ్మ
రుచుండెను. ఒకచోట నొకభూసురునింట నున్నతనగోవు
ను జూచి "యెచ్చటినుండి దీనిం గొనివచ్చితి" వనివానిం
బ్రశ్నించెను. "నృగమహారాజు నాకు మొన్న దానమిడె"నని
యాథరామరుఁడు ప్రత్యుత్తర మొసంగె

ఆవిప్రులిర్వురు వివాదపడి యారాజు నడుగఁబోయిరి.
తనపొరపాటు నెఱింగి రాజు "విప్రులారా! ధారాదత్త
మొనర్చిన ధేనువును మరల మఱొకనికి దానమిచ్చుటచే విప్ర
ద్రోహి నైతిని. నాతప్పు మన్నించి యెవఁడేని దానికిమాఱు
నూఱుతేఁగటియావులు నావలనఁ గైకొని రెండవవానికి
నీధేనువును విడిచిపెట్టి నన్నురక్షింపుఁడని వేడుకొనియె.
ఎవఁడును సమాధానపడక తుద కావిప్రులిద్దఱును ధేనువును
వదలి యలిగివెళ్ళిరి కొంతకాలమునకు రాజు పరలోకగతుఁ
డయ్యె.

వానింజూచియమధర్మరాజు "విప్రవిత్తాపహరణదోషం
డవైతివిగాన భూలోకమున నూసరవెల్లివై పడియుండు"మని
నియమించెను. ఆప్రకారము భూవరుండు జన్మించి బహువత్స
రము లొకపాడునూతియందుఁ బడియుండె. ఒకనాఁడు గోవిం
దుఁడు గోపబాలురచే నెఱింగి యూసరవెల్లిం జూచి బహుజ
నంబులుచేరి యెత్త లేనిబరువు గలదానిం దనవామహస్తాంగుష్ఠ

తర్జనులంబట్టి నూతి న్వెలువరింప మహానుభావుఁ కరస్పర్శనంబునఁ బాపవిముక్తుండై పూర్వజ్ఞానసంపత్తిగలవాఁడై చక్రిధరు స్తుతించి నృగమహారాజు శాశ్వతవిష్ణులోకప్రాప్తిం గాంచెను.

గీ. భూసురులసొమ్ము దొంగిలఁ బోకుఁడదియె
గరళము న్మించుమృత్యువై నరులఁ జంపు
దాన మిడిగోవు నృగమహాధరణివిభుఁడు
వెనుక హరియించి యూసరవెల్లి గాఁడె.

---

౧౩ భీష్ముఁడు

దేవతలలో నష్టవసువు లెనమండ్రు శప్తులౌటచేత నష్టావసువులై గంగాతరంగిణీగర్భంబున మానుషాకారులుగా జనియించి శాపవిముక్తులైరి. అందుగంగాదేవి కష్టమగర్భంబున నుద్భవించినతఁడే సమిద్భయభీష్ముండు.

కురువంశార్ణవంబున శంతనుమహారా జుడురాజుగా జన్మించె. కురురాజ్యాధిపత్యంబువడసి కరిపురంబున నుండి పౌరులు వేనోళ్ళఁ గొండాడ నేల నేలుచుండె, ఒకనాఁడు గంగోపనది యౌయమునదరివనంబులకు మృగయావిహారమేగి గాంగేయ సైకతంబుల నేకతంబు గ్రాలుచున్న మనుజాంగనావేషధారిణిం గంగాదేవింగని వరించి "యేకతంబున నేకతంబున నిట సంచరించు చుంటివి; నీవవివాహితవుగాఁ గన్పట్టుచు

న్నావు నన్వరింతువా" యని భూకాంతుఁ డడుగ నాకోరెడు వరము నిడుదువేని వరింతు నేనెట్టిధర్మవిరుద్ధకార్య మొనర్చి నను వద్దనరాదు అట్లడ్డుపెట్టెదవేని నీయొద్దనుండ ననిపలుక మోహావిష్టుండైనభూవిష్టపాధిపుఁడువల్లెయనివరంబిచ్చి చేపట్టి తోడ్తెచ్చి పురంబున నామచ్చెకంటితో సుఖంబుండెను. ఆమె తనకన్నబిడ్డల నెల్లఁ దనయపరస్వరూపంబున గంగాంబుపూరంబున వైవఁజొచ్చెను. వాగ్దత్తవరబద్ధుండై పుడమిఱేఁడు లోకనిందకుఁ గడుపుకుందున కోర్చి చిన్నికందుల నట్లేడ్వురు గొడుకులం గోల్పోయె. అష్టమగర్భంబునందుదయించినవం దను విడువఁజాలక చంపవల దనియడ్డుపెట్టెను. శపథమువిధమున నామెయుఁబతినివిసర్జించి "నీయీబాలుఁడు భరతకులాలంకారుఁడు; వీనింబెంచి నీకిడెద నని చెప్పి నిజవృత్తాంతంబు వినిచిసనందనయై యానందంబుతోఁ జనియె. ఆనందనుమీఁది వాత్సల్యంబున భార్యావియోగనష్టకష్టంబులకు సైఁచి శంతనుఁడు పుత్రాగమంబునకు వేచియుండెను. ఆబాలుఁడే భీష్ముఁడు గాంగేయుఁడు శాంతనవుం డనిపరంగె.

జనయిత్రి వానింబెంచి భార్గవరామునిచే వేదవేదాంగధనుర్విద్యాపారంగతునిఁగాఁ జేసి కొండొకకాలంబునకు వెండియు వేఁటకువచ్చినశంతనువిభునకుం జూపించియర్పించె. శాంతనవుండు యువరాజయి పరరాజభయప్రదాయియై జనకునకు జేయూఁత గానుండె పిమ్మట మఱొక్కనాఁడు శంత

నుఁడు యమునానది నోడనడుపు దాశరాజాత్మజాతను యోజనగంధిని వరించి పడయఁజాలక యిలు సేరి మంచమెక్కెఁ; కుమారుఁడు గ్రహించి దాశరాజుకడ కాప్తబంధువులతో నరిగి వానియాశయం బెఱింగి "నేఁడు మొదలు నేనామరణ బ్రహ్మచర్యంబుపూనుదును. నీకొమరితను నాయనకిచ్చి పెండ్లిసల్పి కోర్కి తీర్పుము నీదౌహిత్రునికే రాజ్యాభిషేక మొనర్చి తోడునకు తోడై యుందు" నని శపథంబు లోకభీష్మంబుగ నొనర్చి భీష్ముం డనుబిరుదందె సత్యవతిని జనయిత కుద్వాహ మొనర్చి పిత్రభీప్సితమీడేర్చె ఆశలను జయించి పేరెక్కిన కుమారుని భక్తికి మెచ్చి స్వచ్ఛందమరణం బందుమని శంతనుండు వరంబిచ్చె.

శంతనుసత్యవతులకుఁ జిత్రాంగద విచిత్రవీర్యులను నిరుగురు కొమరులు. అందుఁ బెద్దవాఁడు యువరాజై శీఘ్రకాలంబులోనే మడిసె. విచిత్రవీర్యుఁడు రాజ్యభారధుర్యుండై భీష్మ బాహువీర్యంబుతోడుగా ధరణినేలుచుండె. కొంతకాలమునకు మృత్యుంజయ తేజస్కుఁ డా దేవవ్రతుండు స్వయంవర ప్రకటిత లగు కాశీరాజతనూజుల నంబాంబికాంబాలికలను మూవురను (స్వయంవరాగతాఖిలాహితావనీవరులను జము నివలె నొంచి) తమ్మునికోసము తీసికొనివచ్చుచుండెను. అందు జ్యేష్ఠయగు నంబ సాళ్వరాజుపై మనసిడితి ననియు విడువుమనియు వేఁడగా నన్యమనస్కను బలాత్కారముగాఁ దెచ్చుట న్యాయము గాదనియెంచి విడిచి దక్కినయిర్వురిని

దమ్మునికిఁ బరిణయంబుచేసె. ఆమె పోయి సాళ్వునిచేత విసర్జితయై మఱలివచ్చి నాచెల్లెండ్రతోపాటు నన్నును నీసోదరునకిచ్చి వివాహము సల్పుమనియడుగ ధర్మవిరోధమునకు భీష్ముం డొడంబడం డయ్యె. అంబ యలిగి వానిగురుశరణుఁ జొచ్చె. భృగురాముఁడు నుడివి విఫలుండైయు గురుభావంబునఁ బన్నము వడి యుద్ధమునకు డీకొనెను. భీష్ముఁడు న్యాయ్యమునకౌ గురుతోడుత గ్రుద్దులాట లనియెదుర్కొని క్రుద్ధుండైన గురునినోర్చె. అంత నిష్ఫల మనోరథ యైనయంబ త్ర్యంబకారాధనం బొనర్చి భీష్ముని నొంచుటకై వరంబు గొని క్రోధాగ్నితో నగ్నిప్రవిష్టయై ద్రుపదునింట శిఖండినా జన్మించె.

విచిత్రవీర్యుండు ననపత్యుండై మరణించిన సరిత్తనయుం డన్వయక్షయంబునకు వగచి మాత్రనుజ్ఞాతుండై సత్యవతీకానీనుం డౌ వ్యాసునిఁ గోరె. వ్యాసమునివరంబున నంబికకుఁ బుట్టెఁజీకు ధృతరాష్ట్రుండు నంబాలికకుఁ బాండుకుమారుండుఁ గలిగె ధార్తరాష్ట్రులు దుర్యోధనాదులు నూర్వురు, పాండవులు ధర్మజాదులేవురు, భీష్మునిచేఁ బెంపఁబడి కృపద్రోణులచే నస్త్రశస్త్రసర్వవిద్యలం దేఱిరి. కురువృద్ధుం డెంత వాక్రువక్కాణించినను యువరాజైన దుర్యోధనుండు పాండవులకు నష్టకష్టములు కల్పించుట మానఁడయ్యె. తుద కన్నదమ్ములకుఁ గౌరవపాండవులకు సమరంబు సమకూరె

సుయోధనుపోషణంబున నుండుటంజేసి రాజనీతివిశారదుం డైననదీసూనుఁడు ధార్తరాష్ట్రపక్షంబున సర్వసేనాధిపతియై నిల్చి ధర్మపక్షావలంబులౌ ధర్మజాదిపాండవులతో నవదివసంబులు కురుక్షేత్రంబున సంగ్రామంబొనర్చి రాజభక్తియు బాహుశక్తియు వెల్లడించె విపక్షగణంబులకుక్షుద్రమత్కుణోత్కరహరణతీక్ష్ణగ్రీష్మాతపంబుగా భీష్మప్రతాపం బనివార్యం బయ్యె.

అతొమ్మిదవనాఁటిరాత్రి ధర్మజాదులు భీష్మశిబిరమ్మునకరిగి తాతా నీవువిలుఁబట్టునంతకు మాకు జయంబువట్టిది. ధర్మరక్షణపరాయణుండవై యేయుపాయమ్మున నేని విజయమునకు విజయం బీయవే యనివేఁడుకొనుడు రేపు శిఖండిని ముందిడికొని భండనంబొనర్పు మనివివ్వచ్చునకు వెరవుసెప్పి యటులాలంబుసేఁతకు మొదలిడి శిఖండిమొగముం జూడ నన్నవ్రతముఁబొప్పున వెనుకకు దిరిగి విల్లు లేసి కైలావుసూపి స్వచ్ఛందమరణమ్మున్ దలంచి బాణశయ్యంబడి బంధుమిత్రబృందమ్ములకు సకలధర్మమ్ములు బోధించుచు దక్షిణాయనముం గడపి మాఘశుద్ధైకాదశిని గర్మకాయమ్ము నెడలి శర్మదాయక దివ్యనిర్మలధర్మకాయము ధరియించి విష్ణులోకమ్మునకరిగె. ఆదినంబేసుపర్వవినుతమ్మగుభీష్మైకాదశీమహాసుపర్వమ్ముగా మనకు నియమితంబయ్యె.

మ. పరభూరాట్చలభాగ్నిహోత్రుఁడు భుజావష్టంభసంస్తోత్రుఁ
డత్యురుతేజోనిధిధర్మకర్మనిరతప్రోద్దీప్తచారిత్రుఁడున్
గురుసత్యవ్రతి నిత్యవర్ణి గుణి హృద్గోవిందభక్తుండు నా
కురుభీష్మం బరభీష్ము నెట్టిజనుఁడుం గొల్వంగ భూధన్యుఁడౌ

---

౧౪ రంతిదేవమహారాజు

పూర్వము రంతిదేవుండను రాజన్యవరేణ్యుండొకానొక భిక్షువుంగాంచి "పరివ్రాజకోత్తమా! పుణ్యకార్యాచరణపరాయణులగుజనులకుఁ జతురాశ్రమంబులం దేదిగొప్పది?"

భి—రాజచంద్రమా! బ్రహ్మచర్యంబు గురుశుశ్రూషాధ్యయనప్రముఖ బహుకష్టసంతార్యంబు. వానప్రస్థంబు దుర్భరాతపవృష్టిశీతపవనవననిరంతరవాసకాఠిన్యంబు. సన్న్యాసంబు సకలదేశానవరతపర్యటనాయాసంబు; కావున నాశ్రమద్వితీయంబును, సద్వితీయంబును, సర్వసామర్థ్యసౌఖ్యాద్వితీయంబును నైనగృహస్థాశ్రమంబు సర్వధర్మంబు లొనర్చుట కనుకూలించునది. ఆశ్రమంబయినది.

రం—ఏధర్మకార్యం బాచరించుటచే సులభంబుగా నరుం డమేయపుణ్యగరిమం బార్జించువాఁడు ?

భి—నిరంతరాన్నప్రదానంబు.

రం—అట్లొనరించుట కందఱు శక్తులవుదురా?

భి—కానిమాట సత్యమే; అయినను శక్త్యనుసరణంబుగ బ్రతిమానవుఁడు నాచరింపవచ్చు; ఇందొకరహస్య మున్నది.

ఏమన మృదసోపేత భోజనంబు పెట్టువాఁడైనను నేను మహాన్న దాతనని గర్వింపరాదు. ప్రత్యుపకార వాంఛ యున్నచో ఫలిత మూలేదు. సమాదరణము శూన్యమైనయెడల జయప్రదముకాదు

రం—మహాత్మా! మహాదానంబులనేకంబులుండ నన్నదానమే ఘనదానంబగు టెట్లు?

భి—అవునవును, ఇటువిను.

గీ. అన్నదానంబునకుసాటి యవనిలేదు
దాత దానగ్రహీతను దన్పుటకును
బ్రథితసత్కీర్తి నిరతంబు వడయుటకును
భంగవికలాంగులను దృప్తిపఱచుటకును.

అంత రంతిదేవుండు వానినివీడ్కొని నిత్యమన్నప్రదానమొనర్చుచుండె. ఒకకాలమున దేశక్షామము తటస్థమైనందున భూజనులెల్లరు నన్నాతురులై మహాన్నదాత యను పేరువిని రంతిదేవునిపురంబునకు వచ్చుచుండిరి. వచ్చినవారికి లేదనక రాజయోగి యోగిరమొసంగుచుండె. కొన్నాళ్ళకు సమస్త ధనంబు గోల్పడి కడునిఱుపేదయయ్యె. అయినను భిక్షాటనమొనర్చి తెచ్చినబువ్వలో నడిగినవారికి సగము పంచిపెట్టి శేషాన్నముతోఁ గుటుంబపోషణ చేసికొని హరినామస్మరణైకచిత్తుండై సంతృప్తిగాఁ గాలముగడపుచుండె.

ఒకనాఁడు వానియౌదార్యగుణంబుపరీక్షింప బ్రహ్మేంద్రాదిదేవతలు ప్రచ్ఛన్నవేషులై వచ్చి తిరిపెమెత్తి నభోజన

మంతయు దేవురించి యాచించి తినిరి. ఇంటనున్నజలంబు లన్నియుఁ గోరి గ్రోలిరి. రంతిదేవుఁ డింతేనియు వంతనొందక యీశ్వరధ్యానపరాయణుండై సుఖముండెను వానిభార్యయు బిడ్డలుఁ గూడ నిరాహారవ్యథ గాంచక నిశ్చలచిత్తులై యజమానుననుసరించి యుండిరి. అప్పుడు దేవతలు నిజస్వరూపములం జూపి "రంతిదేవమహారాజా! నీదాతృత్వమహాగుణంబునకు న్మెచ్చికొంటిమి. కోరు మేదేనివర మ్మొసఁగుదుము" అని ప్రసన్నాంతఃకరణులై పలుకుడు "మహనీయులారా! వచ్చినవారికి లేదనకుండ నిరంతరాన్నప్రదానంబు సేయుటకు వలయుద్రవ్యంబును భగవద్ధ్యానబుద్ధిసౌఖ్యంబు నొసంగుఁ డనిరాజుకోరె ఆపరికారము వర మొసంగి యమరు లంతర్హితులైరి.

ఉ. పూర్వము రంతిదేవుఁ డనుభూపవరుండు మహాన్నదాతయై
సర్వధనంబుఁ గోల్పడియు సంతసమొందుచు నుండనప్పుడీ
యుర్వికి నేగుదెంచి సురలొప్పుగ వానిని జూచి మెచ్చరే
సర్వజనంబుఁ జేయనగు శక్తికొలందిగ నన్నదానమున్.

౧౫. ప్రహ్లాదుఁడు

రాక్షసరాజైనహిరణ్యకశిపుం డనుపమతపశ్చరణం బొనర్చి విరించిమనంబు రంజించి దుస్తరవరంబు లొందె త్రిలోకభీకరుండై త్రిలోకరాజ్యుండై త్రిలోకనాథవందితుం డనని

మహాగర్వంబున సంచరించుచుండె. మునులతపోనిష్ఠలను జనులవనితారత్నములను జెఱుచుటయే నిత్యవ్రతంబుగాఁ బూనెను. తనకంటెభగవంతుండు లేఁడని విష్ణుభక్తులం దూఱి యొడలుచీఱుచుండెను.

అట్టిపాపాత్మునకు శార్దూలముకడుపున సాధుమృగంబు జనించినట్లు ప్రహ్లాదుం డుద్భవించె. ఆబాలుండు జనయిత్రి యగులీలావతియొక్క గర్భాగారంబున నున్నయపుడు కలహభోజనునిచే విష్ణుభక్త్యుపదేశంబు గాంచినవాఁ డవుటవలన జన్మించినది మొదలు హరిస్మరణంబు మఱువఁడయ్యె. వానిని విష్ణుభక్తాగ్రేసరుం డనిసజ్జనులు సంస్తుత యొనర్చుచుందురు.

హి—బాలకా! “హరి;గిరి” యనిస్మరియింతు వేలా! వాఁడు దానవాంతకుఁడు కావున మనకువిరోధి. వానిం దలపెట్టకుము.

ప్ర—తండ్రీ! అతనికిఁ గొందఱు పగతురు మఱి కొందఱువిహితులు లేరు. దుష్టశిక్షణము, శిష్టరక్షణము వానికిస్వభావలక్షణము.

హి—ఓరీ! నాకుజనించి నావైరిని నుతించెదవంటరా జనకద్రోహము మహాదుఃఖావహముసుమా! పసివాఁడవని యూరకొనుచున్నాను; ఈతూరి వానిపేరెత్తెదవేని కఠినముగా శిక్షింపకమానను.

(అంతలో మాతప్రవేశించి)

లీ—పుత్రకా! నీజనకునికి వ్యతిరేకోత్తరంబు లీయకు కొమరులు తలిదండ్రులమాట మీఱరాదు. నీవెఱుఁగని ధర్మము లున్నవా!

(శుక్రాచార్యులు ప్రవేశించి)

శు—డింభకా! నీవు చూడ నైదేండ్లవాఁడవు తల్లిదండ్రులమాట వినవు. విమతునివినుతింతువు. నేఁజెప్పినట్లు చదువవు. రాక్షసాన్వయశాస్త్రములం దూషించెదవు. నీవు ప్రవేశించినదాది నాబడిపిల్లలందఱు “చక్రిగిక్రి” యన్చుఁ జెడిపోవుచున్నారు. కులాచారముం దప్పకుము. నీవుకూడ నీజనకునివలె నిర్జితనిర్జరుండవై వశీకృతదిక్పాలుండవై భస్మీకృతశాత్రవకులుండవై విఖ్యాతుండవై మనుమా! నాబోధవినకున్నచో దండ్యుండవై వ్యధగాంతువుసుమా!

ప్ర—వయస్సునకే కాని బుద్ధికి మీరుపెద్దలుగారని యెంచెద. తాతతండ్రులు కల్లుద్రావిరని మనుములుగూడఁ ద్రాగవలయునా! కులాచార మనన దేనా! పరులకు హింస యొనర్పకుండుటే మనుజకులాచారము. సర్వలోకజనకుం డగు సర్వేశ్వరుని స్మరించుచుండుటే సదాచారము. లోకమాన్యకార్యబోధకు లగుబోధకులను జననీజనకాదిబంధువర్గంబును మీఱుటయే శిష్టాచారము.

అని మేరుధీరుండై ప్రహ్లాదుండు పలికె. అంత హిరణ్యకశిపుఁడు నిర్దయుఁడై తనయుం గఱకుమ్ములుకుల నేయించియు

వాఁడికత్తులఁ గోయించియు, మహోన్నతశిఖరిశిఖరములనుండి నేలకుఁద్రోయించియు, మున్నీటమ్ముంచియు, విషసర్పములం గఱపించియు ననేకబాధలుపెట్టె. ప్రహ్లాదుం డావంతయు వంతనొందక భగవదనుగ్రహంబుచే నత్యంతాహ్లాదుండై యుండెను. కావుననే వాని కాయభిదానం బన్వర్థక మయ్యె.

ఒకనాఁడు తండ్రిమహాకోపుండై ప్రాణమువిసిగి "దురాత్మా! హరిసర్వాంతర్యామియని యనెదవుగదా! నాయీసభాంతరస్తంభంబునం దుండునఁటరా! యని స్తంభంబుంజూపి గద్దించిపలుక నాభాగవతోత్తముం డిట్లనె "అందునకుసందేహమా!" ఆక్షణము తోఁకద్రొక్కినత్రాఁచై రాక్షసేశ్వరుండు హస్తగతగదాదండంబున నాకంబంబుం బగులమోఁదెను. వెంటనే యాస్తంభంబుం బెటపెటపగుల్చుకొని మహోగ్రమూర్తియైననరసింహావతారుం డుదితుండై హిరణ్యకశిపుం జంపి లోకావళి కానంద మొదఁగూర్చె. సర్వలోకప్రాణులచేతను సకలశస్త్రాస్త్రసాధనములచేతను, బంచభూతములచేతను, దివారాత్రంబులచేతను గూడఁ జావకుండునట్లు జలజభవునివలన వరంబందియుంటంజేసి వానిం దునుముటకు సంధ్యాసమయమందు స్తంభమందు వికృతనరసింహమూర్తియై విష్ణువు జనింపవలసినచ్చె.

మ. తలిదండ్రుల్ గడుశిక్షఁజేసిన గురుల్ దండించిబోధించినన్
"గులధర్మం"బనిధర్మబాహ్యపు బనుల్ క్రూరాత్ములై సేయు రా

వల సౌఖ్యంబు సుకీర్తి పొందుటకు నైప్రాజ్ఞుల్ సదాధీరులై
పలుకష్టంబులఁ బెట్టిన న్విడచెనే ప్రహ్లాదుఁడావంతయున్.

---

౧౬. జయవిజయులు

జయుఁడువిజయుఁడు ననువారిద్దఱు నన్నదమ్ములు. వారు మున్నువైకుంఠపురంబున ద్వారపాలురుగా నుండిరి. ఒకనాఁడు బ్రహ్మమానసపుత్త్రులు, నిరంతరబాలప్రాయులు, నంగుష్ఠమాత్రదేహులు జటాచ్ఛటాంబరులు నైనసనకసనందనులు రమానాథసందర్శనార్థులై యరుదెంచిరి.

ఆప్రతీహారు లామునిసంఘంబుం గాంచిపరిహసించి "తాపసులారా! మీరూపురేఖలంగనంగను వింతగానుండె. మీవృత్తాంతం బేదియో తెల్పుఁ" డనియడుగ శాంతధనులగునమ్మునికాంతులు "ద్వారపాలకులారా! మేము సనకసనందనమహర్షులము బ్రహ్మమానసపుత్త్రులము సకలలోకస్వచ్ఛందవిహారులము. ఘోసందు, హరిం దర్శింపవచ్చితి' మనవుడు విష్ణుమందిరమునకు మీబోఁటిపొట్టిజడదారులు వెళ్ళం దగరని యడ్డగించి జడలుపట్టిలాగి బిట్టునవ్వఁ దొడఁగిరి. మునీంద్రులు విసిగి తుదకుమహోగ్రావేశులై "తుంటరులారా! ఇట్టిమీరు తమ్మికంటియింటఁ గావలివారై యుండఁదగునే! ఏతత్క్షణమె మర్త్యలోకంబున రాక్షససోదరులై పుట్టు

దురుగాక" యనిశపించిరి.

జయవిజయులు మహార్తనాదంబుతోఁ బడమికిం బడుచు "మునిపుంగవులారా! మీంతపశ్శక్తి నెఱుంగక యొగ్గులాడితిమి. మన్నించి కావరే" యనిపలుతెఱంగుల మొఱలిడంగ దయార్ద్రహృదయులై సంయమీంద్రులు "జయవిజయులారా! ఇంకమీా రీతీరున హరినిదర్శింప నర్హులుగారు చిరకాలలక్ష్మీరమణద్వారరక్షకులౌటచే నింకముందు శౌరిసఖ్యభావులై యేడుజన్మంబులకుఁగాని దేవద్వేషులై హరివిదళితులై మూఁడుజన్మములకుంగాని విష్ణుసారూప్యపదవిం గాంత్రు ఈ రెండువిధములలో మీా కేది యంగీకరమో తెల్పుఁ" డని శాపవిముక్తి విశదీకరింప నావిష్ణుదూతలు "మహనీయులారా! కాలయాపనకోర్వఁజాలము సఖ్యము చేసినయెడల నేడుపుట్టువులవఱకు శాపమోక్షంబు గలుగదుగాన వైరులమై మూఁడుజన్మములకే హరిం గలసికొందుము. ఆజ్ఞయిం"డని విచారగ్రస్తులై వేఁడుకొనుడుఁ దన్మునిసత్తములు సమ్మతించిరి.

పిమ్మట నాబంటు లిరువురు హరిశత్రులై హిరణ్యాక్షహిరణ్యకశిపులై యఖిలజగజ్జనసంకటం బొనరించుచుండుడు శౌరియజ్ఞవరాహనరసింహావతారములెత్తి రూపుమాపె. రావణకుంభకర్ణజన్మంబులెత్తి లోకత్రయకంటకులై సంచరించుచుండ హరిదాశరథియై సంహరించె. కడకుశిశుపాలదంతవక్త్రులై యవక్రపరాక్రమంబున దేవద్వేషము వర్తించుచుం

డ గదాగ్రజుండు వాసుదేవుండై చక్రధార కరసేసె

అరయక మహాత్ములెవ్వరో, నీచాత్ములెవ్వరో, చూచినంతమాత్రనె వేషభాషలంబట్టి సామాన్యముగాఁ దెలియరాదు. ఏపుట్టలో నేపామున్నదో త్రవ్వినంగాని కానరాదు గదా. కావున శరీరసౌందర్యము లేనివారినైనను వికలాంగులై నిఱుపేదలై యున్నవారినైనం జూచి పరిహసించినచో జయవిజయులపోల్కి వ్యథపాలవుదు రనియెఱుంగునది.

గీ. పరులఁ గసివారిగుణముల నరయకుండ
నథములని దూఱుకొఁడు దాన హానిగలుగు
విష్ణుదూతలు మౌనుల వెక్కిరించి
యసురయోనిని బుట్టరే యార్తితోడ.

---

౧౨ కంసుఁడు

పూర్వకాలమున "వ్రేపల్లె" యనుగ్రామముగలదు "వ్రే" యనఁగా గొల్లకులము. "పల్లె" యనఁగాఁ జిన్నయూరు కావున గొల్లలున్నయూరని దానిపేరు దెల్పుచున్నది. దానినే గ్రామ్యభాషలో "రేపల్లె" యని చెప్పికొందురు మఱికొందఱు వ్రేపల్లెలోనివారు యదువంశస్థులవుటవలన "యాదవులు"ని పిల్వఁబడుచుందురు.

యాదవాన్వయంబున వసుదేవుఁడు మిక్కిలి దైవభక్తుఁ

డు పేదవాఁడు వానిభార్య దేవకీదేవి యు నట్టిదే. వారిరువు రును సద్వర్తనము భగవత్పూజనము నేవేళను మఱువరు. దేవకీదేవిసోదరుండు కంసుండు. వాఁడు కడుదురాత్ముం డై భాగినేయగర్భంబున జన్మించెను పెద్దపెఱిఁగినమీఁదట జాతకంబును జ్యోతిశ్శాస్త్రపండితులకుం జూపించి మేనల్లునిచేఁ దనకు మరణంబున్నదని యెఱింగి తోఁబుట్టువునకుఁ బుట్టినబొట్టెలనెల్లఁ జంపుటకు నిశ్చయించుకొనెను లోకమున కుపయోగింపనిరక్కసపోదవలె వానికి సిరి పెంపగుచుండెను. దాసదాసీజనంబులతో నున్మత్తుండై దుర్గుణంబులకు నాటపట్టయి వర్తిలుచుండె. సోదరి నీళ్లాడునపుడెల్లఁ గావలివాండ్రచేఁ దెలిసికొంచు నిర్దయహృదయుండై శిశుహత్య చేయుచుండె. ఏడుగురుబిడ్డలను తనకత్తి కెర చేసెను. ఆబీదదంపతులు వానికెదురాడలేక కడుపుఁజిచ్చునంబడి క్రుగ్గుచు సర్వరక్షకుం డగు చక్రియే శరణ్యంబని మొఱలిడుచుండిరి. కొన్నాళ్ళకు నాయనాథరక్షణపరాయణుం డైననారాయణుండు వసుదేవునకు స్వప్నమందగపడి "మీభక్తిసక్తచిత్తములకు న్మెచ్చికొన్నాఁడ. నేనుమీకడుపున నీతూరిబిడ్డనై జనించెద. ఆవెంటనే ననుఁగొనిపోయి నందునిభార్య యగుయశోదప్రక్కలోఁ బరుండఁబెట్టి యామెప్రక్కలో నున్నబిడ్డ నెత్తికొనివచ్చి పెంచుకొను" డనియాదేశ మొసంగి యంతర్హితుం డయ్యె దీనజనాదరణబిరుదాంకితుం డగురమానాథునివచనంబులు మహా

నందముఁగోఁదలంచుచు నాదంపతులు సుఖముండిరి.

కష్టపరంపరానీకంబు హరించుటకు దేవకీదేవి కష్టమగర్భంబు సంప్రాప్తమయ్యె. సర్వాంతర్యామియగు భగవంతుండు తదుదరప్రవేశుండై విజృంభించినకొలంది యాపతివ్రతాతిలకంబునకు శరత్పూర్ణిమాశశికళలు దోహదవిశేషంబు లట్లగపడి సుఖమిచ్చుటయే కాని దోహదచిహ్నవికారంబు లగపడుట లేదు. ఎప్పుడా సర్వలోకాధ్యక్షుఁడు వెలువడునో యన్నమానసోత్సాహమే కాని కంసుండు దుర్భరరోషుండై కరావలంబితఖరచంద్రహాసుండై శిశుహత్య యొనర్చునేమో యన్న భయం బావంతయు లేదు, భగవత్స్వరప్రసాదమ్ములకు శోకవిచారసాధ్వసంబులు కీలికీలాజాలంబుకడకు దుర్బలతూలఖండంబుల బలెఁ జేరవెఱచుంగదా. పాపము! కంసుఁడుమాత్రము కంసారి యావిర్భవించునని యెఱుంగక యథాప్రకారము భటవర్గముచు భగినీప్రసూతికాగృహముకడఁ గావలియుంచ నియమించె.

ఆమెకుఁ గ్రమక్రమముగా నష్టమమాసపూర్తియైనది శ్రావణమాసకృష్ణపక్షరోహిణీనక్షత్రంబునం దష్టమీతిథియందు రాత్రి రెండుజాముల వేళ దేవకీదేవి సుఖముగాఁ బ్రసవించె. నాఁడు భగవంతుఁ డాజ్ఞాపించినట్లు వసుదేవుం డాశిశువును యశోదాదేవిప్రక్కలోఁ బరుండఁబెట్టి యప్పుడే యామెకు జనించినశిశురూపయోగమాయను దెచ్చి భార్యప్రక్కలోఁ

బరుంపఁ బెట్టెను. అంతవఱకుఁ బురిటింటిలోఁ బసిపాపరోదన ధ్వని లేదు. అప్పుడు యోగమాయ యేడ్పునకుఁ బ్రారంభించెను. కంసభటు లులికిపడి నిద్రమేల్కాంచి పరుగుపరుగున రక్షకునియొద్దకుఁ బోయి "స్వామీ! మీసోదరి నీళ్ళాడె" నని చెప్పిరి. కత్తి చేఁబూని తలవిఱియఁబోసికొని కాలయమునివలెఁ గంసుండు పురిటింటఁ జొరఁబడెను. "అన్నా! ఇది యాఁడుపిల్ల! దీని నైనదక్క నీయవా" యని సోదరి బ్రతిమాలుకొనుచుండ, నామాటలు పెడచెవినిబెట్టి కలియఁబడి శిశువునులాగి యాకసమునకు నెగురమీటి సూటిగా ఖడ్గధారపట్టెను. యోగమాయ "నిన్నుం జంపెడివాఁడు నీయూరం బెరుఁగుచున్నాఁడు పో" మ్మని క్రిందఁబడక యచ్చటనే యంతర్ధానమయ్యె.

కంసుండు దిగులుపడి పూతనాశకటాసురప్రముఖులచే నాభీరపురియందలిశిశువులంజంపించెంగాని నందునింటఁ బెరుగు నందనుండు తానుజావఁడు సరేకదా వచ్చినవారినెల్ల శమనుగృహంబునకుఁ బంపె. ఆబాలుఁడు నల్లనివాఁడవుటచేఁ గృష్ణుండనియు, నందునింటఁ బెఱుగుటచే నందనందనుండనియు యశోద తనకడుపునఁ బుట్టినపట్టియే యనినమ్మిపాలిచ్చిపెంచుటచే యశోదాసుతుండనియు, వసుదేవునకు జనించుటచే వాసుదేవుండనియుఁ బేరులువడసి పెఱిగి దుర్వర్తనుం డగు మాతులుని నని హరించి కంసారినామసార్థకుఁడయి జననీజన

కులవిచారము వాపి యాదవకులపవిత్రుండై ప్రవర్తిల్లె. ఘోషపురజనంబులు కంసకృతాపకృతిసంతప్తచిత్తాకృతులం బాసి సంతోషాకరులైరి. పాపము! తానుసుఖముగాఁ జిరకాలజీవియై యుండఁగోరిపసిపాపలందఱ న్నుసిమినకంసుండు మృతినొంద నన్న విన్నజనులు నచ్చోట నున్నజనులు గూడ నొక్కరైనను "బాప"మనరైరి.

వె. తానుమేలు పొందఁదలఁచి బంధులనైనఁ
బెఱులనైన బాధపెట్టరాదు
కంసుఁడనెడువాఁడు కసితోడ సోదరీ
సుతులఁ దున్నాడె మృతిని బొందె.

---

౧౮ దాక్షాయణి

దక్షుఁడనువాఁడు నవబ్రహ్మలలో నొకండు హిరణ్యగర్భుని సమర్చనలం దృప్తిపఱచి యనూనవరంబులంది తక్కుఁబ్రజాపతులఁదలకట్టయి విరాజిల్లుచుండె. ఒకకాలమందుఁ బ్రజాపతులందఱు బ్రహ్మలోకమున సత్రయాగం బొనర్పఁబూనిరి. ఆసభకు సకలదేవతానీకంబులు మునిగణంబులు గమలాసనుండును గృత్తివాసుండును విచ్చేసి సుఖాసీనులై యుండిరి. ఏకారణంబుననో దక్షప్రజాపతి వెనుకపడి వచ్చెను. వచ్చినయాదక్షుం భవాబ్జభవు లిర్వురుదక్కఁ ద

క్షీనయెల్లరుఁ బ్రత్యుత్థాన మొనరించి గౌరవించిరి. అందఱకుం దాతయగుటం జేసి కాఁబోలుధాత ప్రత్యుత్థానమర్యాద సల్పకున్నను శంకింపకతనయల్లుం డైనశివుండు సింహాసనంబుడిగ్గి విధేయతాసూచకప్రత్యుద్గమనం బాచరింపనందులకు నత్యంతరోషకషాయితనేత్రుం డై దక్షుండు

"సభాసదులారా! ఐశ్వర్యవంతులలో నగ్రగణ్యుండయినను మామగారిపట్ల మర్యాదం జూపుట యల్లునకు విధికృత్యముగదా. మూఢుఁడీ నాజామాత, సగర్వుండై కొంకుజంకులుమాని నావచ్చుటెఱింగి గద్దెపై మొద్దువలెఁగూర్చుండియున్నవాఁడు. ఇట్టియమర్యాదుండు గావున వీనికిస్థాణునామము సార్థక్యమయ్యె. అష్టైశ్వర్యయుక్తుండై యుఁ బరమలుబ్ధుండై కొండపీటిజంగమై తోలుపుట్టంబులు దాల్చి పిశాచగణంబుల కేలికయై శ్మశాననాటకం జరించుచుండు. విచారింప కిట్టిదుశ్చారిత్రునకునాపట్టిం గట్టఁ బెట్టినందునకుమిగులఁ బశ్చాత్తాపపడుచున్నా" ననినిందించి "ఇంకశంకరుండు త్రిలోకములయందును హవిర్భాగంబులం బుచ్చికొనుట కపాత్రుండగుఁగాక" యని శపించె. ప్రతిశాపప్రదదక్షుండయ్యు నిటలాక్షుండు దక్షునిపలుకుల కలుగక శ్వశురగౌరవంబుంచి శాంతించెను.

అనేకవాజపేయాదియాగములు శివునిఁబిలువకయే యాచరించికొన్నాళ్లకు దక్షుండు వాచస్పతిమఖం బారం

భించె, గౌరితక్కతక్కుతనయలు వెళ్ళిరి. రేవత్యాదినక్షత్రములు దక్షునికుమారికలౌటచే దాక్షాయణులనఁబడుదురు. సతియనెడి గౌరియు వానికి దుహితగావున దాక్షాయణీనామమొందె. తండ్రి సలుపుయజ్ఞమహోత్సవము గాంచఁ దానుగూడ నేగెదనని గౌరికోరినందున హరుండు "ప్రేయసీ! నీజనకునకు నాపైఁగలయలుక యెఱుంగుదువుగదా, నన్నుంబట్టి పట్టివైనను నీవును బహిష్కృతనైతివి. పిలువని పేరంట్రి మునకుఁ బోయినవారికిఁ బరాభవంబు దప్పకవాటిల్లు" "మనోహరా! తల్లిదండ్రులు మిత్రులు నొకవేళ పిలువకయున్నను ప్రమాదంబకానివిరోధంబయానే! ప్రేముడినివ్విడియ నాదరణమొనర్తురే! ఎంతపింతమాట" యని స్త్రీబుద్ధిదోషంబుచేఁ బలుకుటయు హరుండు ప్రమథగణంబులం దోడిచ్చి పంపెను.

అట్టుగట్టురాపట్టి పుట్టినింటికి వచ్చినపుడు సోదరీవనితలు మాత్రి మర్ఘ్యపాద్యాదిపూజాద్రవ్యంబులతో నెదుర్కొనిరి. గానితల్లిమున్నగువారు దక్షాజ్ఞానిబద్ధులై యేగరైరి. యజ్ఞశాలలో నున్నసభాసదులును బలుకరింపరైరి. ఎచ్చోటికరిగినను మూతులు బిగియఁబట్టుకొని ముగుదలెవ్వరును గుశలప్రశ్నం బొనరింపరైరి. తండ్రి మొగమెత్తియేని కానఁడయ్యె. ప్రమథగణంబులు బిట్టులుకతో దక్షునిగర్వం బడంతుమని క్రోధతామ్రాక్షులై యుబ్బూతలూఁగుచుండిరి.

కొంతసేపటికిఁ బార్వతి పరాభవవేదనంబడి "ఔరా! సర్వజ్ఞునియాజ్ఞ ద్రోచివచ్చినందులకు వెంటనేతగినశాస్తియైనది. కావుననే స్త్రీలబల లనియుఁ జంచలలనియుఁ బేర్కొందిరి. కావుననే భార్యలు భర్తలకు లోఁగి నడుచుకోవలసిన ధర్మమేర్పడె. "స్త్రీబుద్ధిః ప్రళయాంతక" మ్మనునార్యోక్తి వ్యర్థముగాదు. కన్నెత్తి కానక పన్నెత్తి పలుకక మౌనవ్రతం ధరియించి యుండునట్టి గట్టిగుండెయగలవారికిఁ బట్టియై యుండుటకంటె గిట్టియే గుట్టలో పుట్టుట మేలని విషాదరోషాయత్తచిత్తయై యూపిరి బిగఁబట్టి తత్క్షణము దక్షునిపట్టి యసువులువాసె.

తే. ఆదరణశూన్యగృహముల కరిగి రేని
పరిభవానలమగ్నులై వనటగాంత్రు
దక్షసవనంబునకు మున్ను దక్షతనయ
పిలువఁబడకుండఁ దాఁబోయి బిద్దిగాదె.

---

౧౬ అంబరీషమహారాజు

ప్రజాపరిపాలనావిషయమునందుఁగాక విష్ణుభక్తిరతియందు నంబరీషునకుఁ జాలినవారు భూలోకమున నింకొకరులేరని సుప్రసిద్ధి సమస్తధర్మకార్యంబులను నిష్కామబుద్ధితో నీశ్వరార్పణముగా నొనరించుచుండెడివాఁడు సుఖదుఃఖంబులు

జన్నకి సహజసమానసంపత్తిగల వనియెంచి నిరాకరించెడివాఁడు. భూజనులందఱు "రాజర్షి"యని వానికి మ్రొక్కుచుండువారు. విష్ణువ్రతసంపన్నుండవుటవలన వానిన్మెచ్చి శాత్రవసంహారార్థము చక్రి యొకచక్రి మొసంగె.

ఒకకాలమున విష్ణుద్వాదశీవ్రతంబు వహించి ద్వాదశమాసములు గడపి వ్రతసంపూర్ణారంభుండై కాళిందీనదీతీరోపాంతవనంబున కేగి యాతిథియందు బ్రాహ్మణసంతర్పణ సల్పుటకు దేశదేశవిప్రబృందములను రావించెను. వ్రతసంకల్పమంత్రంబులు పూర్తియైనది. మహానసశాలలతో బహువిధము లైనవంటకంబులు సిద్ధమైనవి. అంతలో దుర్వారతామసుండగు దుర్వాసుండరుదెంచె. తన్మునీంద్రునకర్ఘ్యపూజాసత్కారములుగావించి యంబరీషుండు "మహాత్మా! నేఁడు మీరాకచే మాజన్మములు సాఫల్యములైనవి. వ్రతీంద్రా! మావ్రతంబు సువ్రతంబై నెగడినది. భోజనంబునకు దయచేయుఁడనికోరె. అంతనాముని యమునానదికి స్నానార్థమరుగుదెంచి యెంతసేపుచూచినను రాఁడయ్యె. రాజు సభాసదులం జూచి "పండితోత్తములారా! మునీంద్రుండు వచ్చునంతకు ద్వాదశీపుణ్యకాలము గడచిపోవునట్లున్నది ఏమిసాధన మనిపృచ్ఛింప నాభూసురగ్రామణులు "రాజా! తత్తిథిఘటికాతిక్రమణముగాకుండఁ దులసీదళసలలితసలిలకణమాత్రమాహారంబు గొనుము. పిమ్మట నెంతప్రొద్దయినను భోజనాల కిబ్బంది లేకుండు. ఇదిధర్మశాస్త్రప్రమాణ" మ్మనిపలికిరి. భూవరుండట్లుజలకణమాత్రయంబు నాస్వాదించెను.

అంతట దుర్వాసుండు వచ్చి రాజు జలాశన మొనరించి తన్నుం బరాభవించె నని తలంచి దర్వీకరరోషుండై సంవర్త వ్యోమకేశుండై కటము లదరం బండ్లు పటపట గొఱికి "అంబరీషా! దుష్టమనీషా! భోజనంబున కాహ్వాన మొనర్చి యుం గుడిచి కూర్చుండి మునిపుంగవుం బరాభవించెదవే అనార్యదాత్మా! రాజ్యగర్వంబుచేఁ గన్నుమిన్ను గానకుంటివే! ఇదిగో చూడు మిప్పుడు నిన్ను నాశన మొనర్చెద" నని కాలపాశ సన్నిభమైన జట నొక్కదానిం బెఱికికొని రాజుపైకి శక్తిగాఁ బ్రయోగించె.

భూపతి విహ్వలమానసుండై రమానాథుం గూర్చి "భక్తపరాయణా! శ్రీమన్నారాయణా! మునిశక్తి ప్రజ్వలిత సహస్రజ్వాలాయుక్తియై యాభీలప్రళయకాలానలకీలలం జిమ్ముచు నన్నుం గబళింప వచ్చుచున్నది. మరలించి రక్షింపవే" యని మనోవేదనతో ధ్యానించుచు విశ్వంభరుండు కృపాతరంగుండై సర్వలోకశరణ్యంబగు సుదర్శనచక్రంబు నంపెను. అది శక్తిని ముహూర్తమాత్రంబున హరించుటయ కాక మునిశక్తిం బరీక్షింపుటకు వెంటఁబడెను. ఆదుర్వాసస్సంయమి విభ్రాంతిం జెంది ప్రాణరక్షణార్థము పఱవఁ దొడంగె.

విష్ణుచక్రము భూమ్యాకాశంబులు భూరిదహనార్చులచేఁ గప్పుచు మునిని దఱుముకొనిపోవుచుండె. సర్వలోకంబుల వారి నతఁడు శరణుఁ జొచ్చి నిష్ఫలమనోరథుండై కడకు వైకుంఠ

పురంబు సొచ్చి చక్రిని వేడుకొనియె. అంబరీషునిఁ బ్రార్థింపు మని పీతాంబరుండు భక్తపరాధీనుండై పలికెను. అప్పుడు దుర్వాసుం డస్త్రపాతభీతస్వాంతుండై వచ్చి యంబరీషుని పదములపైఁబడి వేఁడుకొనునంత హరిచక్రము విడిచిపోయె.

శా. భక్తాగ్రేసరుఁ డంబరీషుఁ డతని న్వాంఛింప దుర్వాసుఁ డా
శక్తిం బంపగ విష్ణుచక్రము జగత్సంహారరుద్రక్రియన్
శక్తిం గూల్చి మునీంద్రు వెంటఁబడ దే సంత్రాసముం గొల్పుచున్
భక్తశ్రేణికి హానిసేయ కిలలో వర్తిల్లుఁడీ! మానవుల్.

౨౦. బలి చక్రవర్తి

బలి యనువాఁడు రాక్షసాన్వయంబున జన్మించె. చతుర్వేదంబులు షట్ఛాస్త్రంబులు నభ్యసించి సమస్త పురాణ ధర్మంబు లెఱింగి చిరకాలము తపోనిష్ఠయందుండి పరమేష్ఠిచే ననేకవరంబు లొందె. యజ్ఞయాగంబు లొనర్చి నిరంతర దానధర్మంబులు చేయుచుండె. మహాదాత యనిపేరువడసె. శరీరబలంబు పరివారబలంబు కాక బుద్ధిబలంబుకూడ నెక్కుడుగలవాఁడు; గనుక బలియనియు, విరోచనుని తనుజుండు గాన వైరోచనుఁడనియు నామములు వహించె. సర్వసర్వంసహా చక్రంబెల్ల బాహువిక్రమంబునఁ బరిపాలించువాఁ డగుట వలనఁ జక్రవర్తి బిరుదంబు గాంచె. దానవకులపయోరాశికి రాకాసుధాకరుండై విలసిల్లుచుండె. అతండు విష్ణుభక్తవరేణ్యుండైన ప్రహ్లాదుని పౌత్రుండు.

అయినను వంశవాసనబలంబునం జేసి కాఁబోలు సుపర్వద్వేషియై యాగములు సేయుటలోఁ బూర్వదేవుల వైరబుద్ధి

మాత్రము మానఁడయ్యె లోకములో జ్ఞాతివైరంబులు సంతతమనః పీడాకరంబులుగదా, బలపరాక్రమసంపన్నుండై దేవలోకముమీఁది కనేకపర్యాయములు దండెత్తి వెళ్ళి బృందారకబృందంబుల డెందంబులు సంచలింపఁజేయుచుండెను వానిని సమరకేళి నోర్వఁజాలక దేవేంద్రుఁడు బహుధా చింతించుచుండెను. ఒకానొక కాలమున నదితి విష్ణుదేవునింగూర్చి తపంబొనర్చి మెప్పింప 'నీయిచ్చవచ్చినపుడు నీకడుపునందుఁ గందుగా నుద్భవించి దేవేంద్రాదులం బ్రోచెద" నని విష్ణుమూర్తి వరంబు నొసంగియుండె. బలిచక్రవర్తి కాలంబున నట్లుజనించుట కదితి వరంబు గోరెను.

చక్రపాణి యంతటఁ గశ్యపురాణికిం బుట్టివజ్రపాణికిఁ దమ్ముఁడయ్యె పొట్టివాఁడగుటచే వామనుండనియు బ్రహ్మచారివేషధారియగుటచే వటుండనియు నింద్రునకుసోదరుండగుటచే నుపేంద్రుడనియు నింద్రావరజుండనియు నామంబులొంది రమావల్లభుండు ప్రకాశించె.

ఒకనాఁడు మహాసవనం బొకటి యాచరించుచున్న బలికడకు బ్రహ్మచారి యైనదంభవామనుండు వచ్చుచుండెను. బలిసభాసదులెల్లరు వచ్చుచున్న యాకశ్యపుకుమారుం గాంచి "మహాప్రభాయుతుం డగునామహనీయుం డెవ్వఁడో" యని యాశ్చర్యమగ్నమానసులై నిరీక్షించుచుండిరి. పురోహితులతో బలి యెదురేగి అర్ఘ్యపాద్యాద్యర్హసత్కారములు గావించి తోడితెచ్చి యుచితాసనంబునఁ గూరుచుండఁజేసి "మహాత్మా! భవదీయబ్రహ్మతేజంబుచూడ సామాన్యవటుండువలె గాన్పించుటలేదు నన్నుంగృతార్థునింజేయ భూమికిందిగివచ్చిన

లక్ష్మీదయితుండవో కైలాసధాముండవో వాణీశ్వరుండవో యని తోఁచుచున్నయది. స్వామీ! మీరెవ్వరో, ఏలవిచ్చేసితిరో సెలవిండు కోరినచో నేదానంబునునైన సమాధానంబుగా సమర్పించువాఁడ' నని వినమ్రుండై వేఁడికొనియె వామనుండు మహాముదం బభినయించి దండకమండలు కృష్ణాజినంబులఁజూపి బలిచక్రవర్తీ దానయశఃపూర్తీ నావేసముంగాంచితివిగదా నీవెవ్వఁడవని యడుగుటేల ఆగతంబునకు హేతువేది యననేల బ్రహ్మచారినై సర్వలోకసంచారం బొనర్చుచుందు మఱియును నాకు బంధువులుగాని మిత్రులుగాని శత్రులుగాని యెచ్చోటను లేరు. నీవుమహాదాతవని విని మూఁడడుగుల భూదానంబుగోర వచ్చితి ఇచ్చెదవేని మహానందపరవశుఁడనై బ్రహ్మలోకంబందెద" నని మృదుమధురవాక్కులతో వాక్రుచ్చె. బలి పరమహర్షంబున సాంజలియై "మహాత్మా, ఈస్వల్పదానంబ యీయాలేనా. నీభక్తుఁడు పేదఱికమంచు నేమీ యనుప్రేమరూపభయంబుతో నింతస్వల్పదానమడిగితివా?" యని యంగీకారసూచకోక్తులం బల్కెను.

అదివిని యసురాచార్యుఁడు శిష్యవాత్సల్యముంజూపుచు "దైత్యచంద్రమా! ఈతఁడు రాక్షసాంతకుఁడుగాని బ్రహ్మచారిగాఁడు నిన్నుం బుడమినడంచి సురలకు హర్షంబొడఁగూర్పనున్నవాఁడు. నామాటవిని వీనికి దానమీయకు"మని హితోపదేశ మొనరించె. నిజముగా విష్ణువేయైనచో నామహామహానివలన నాసిరులన్నియు నశించినను నశించుఁగాక. ఇకార్యము నాకుశాశ్వతయశోదాయకమే యగుఁగాని వేఱుగాదు, అన్నమాట దప్పుటకంటె సమస్తసంపదలు హరిం

చుటయే నాకు సంతోష మని దేశికు నుపదేశముఁ ద్రోచిపుచ్చి భార్య వింధ్యావళిచేఁ దనకరపుటంబులకు విడువఁబడిన ధర్మ కలశదానధార నాదంభ వామనుని హస్తంబునకు వదలి పాద త్రయంబు దానభూమి నొసంగితి నని మహాసంకల్పము సె ప్పెను. శిష్యనాశనమున కోర్వక శుక్రుండు దానధారకు సూక్ష్మరూపియై యడ్డుపడెను. వామనుండును గ్రహించి చేతను న్నదర్భతోఁ బొడిచి నొక్క కన్ను పోఁగొట్టెను.

అంత విష్ణుండు భూనభోంతరాళసంపూర్ణుండై యొక పాద మాకసంబునకు రెండవపాదము భూమికినాసించి సర్వం బాక్రమించి "మూఁడవపాదమెది,, యని బలి నడుగ నాతండు కవికథితోక్తులం దలంచి చింతించియు సత్యవాక్యధురీణుండై "నాశిరంబున నుంపు" మని నుడివె నట్లు మూఁడవపాదము వాని తలపైనుంచి విశ్వంభరుండు "దైత్యాగ్రణీ! నీవు సాధువుఁగు సురలను బీడించి దండనార్హుండవైతివి, నీసత్యప్రవర్తనమునకు మెచ్చుకొనియు నీదానఘనతం గాంచియు నీవంశస్థులను బ్రోచుం వనని మున్ను నీతాతకు వరమిచ్చియుంటం దలంచియు నిన్నిపు డు పాతాళరాజ్యంబునకుఁ బంపుచున్నాను. ఇంక నా నాగలో కంబు కధినాథుండవైయుం ము నీలోకము బలిసద్మంబన ఖ్యాతి గాంచు నీవు సావర్ణి మనువు కాలమున స్వర్గాధిపత్యము వహింతు వని పలికి బలిని రసాతలంబునకుఁ ద్రుంగఁద్రొక్కెను.

ఆ. వె. దానపాత్రులంచుఁ దగవిచారింపక
యిచ్చువాఁడు చెడును నొచ్చుకొనుచు
మూఁడుపాదము లనిమోసమొంచక బలి
వటునకిచ్చికాదె వంతనొందె.

అముద్రిత గ్రంథములు

4. బ్రహ్మశ్రీ, గోర్తి వేంకట సుబ్బారాయుడు గారు. బందరు 10.
5. " శేఁడింబి హనుమంతరావుపంతులుగారు. " 10.

మఱియుఁ గొందరు 1, 2, 3, 4, లు ఇచ్చిన వారు కొలఁది సంఖ్యగా నున్నారు. కాఁబట్టి దాన ధర్మము లీయుద లంచిన భాషాభిమానులును రామదేవాభిమానులును వేవేగ యొసంగినయెడల దాతలును గ్రహీతయుఁ గృతార్థులగుదుర నికోరి విన్నవించుచున్నాను. శరీరారోగ్యముతప్పి పరగ్రామ ప్రయాణానర్హుఁడనై యున్నందున నన్నుపేక్షించి దానధనము తపాలద్వారమున నాకుఁ బంపఁ బ్రార్థించుచున్నాను.

II యాదవ సంభవము:— ఇది యాఱంకముల నాటకము య యాతిచరిత్రయు యాదవ సంభవ కారణమును విశదము గాఁ దెల్పును. బహుళధర్మ బోధకము. పండిత పామరజన మ నోహార మృదు మధుర శైలి. గద్యపద్య హృద్యము.

III. శబ్దదోష పరిష్కరణ నిఘంటువు:— ఇది తెలుఁగు వ్యాసరచనకు మిగుల నుపయోగించును. అకారక్రమముగాఁ దప్పొప్పులు చూపును.

IV శ్రీ రామవ్రతకశతకము:— భక్తిరసప్రబోధకము ధారాళశైలి.

V. గణితదర్పణము:— 5 6 తరగతులవఱకు విద్యార్థులు క్రొత్త సిలబసు ప్రకారము నేర్వవలసిన గణితపద్ధతుల నుదాహరణ పూర్వకముగా బోధించును. ఉపాధ్యాయులకును మార్గదర్శి.

సి. హెచ్. ... పంతులు' ప్రధానాంధ్రోపాధ్యా...
బి. హెచ్. స్కూలు, రాజోలు. తూర్పు...

ముద్రితగ్రంథప్రకటనలు.

	తపాలాఖర్చుగాక — వెల.
	రు- అ- ప-
I జ్ఞానవతి — రమారమిపదివందల పద్యముల నవల. కల్పితచిత్రకథ. భారతఖండ పుణ్యక్షేత్రములు కొన్నియున్నగునవి చక్కగావర్ణింపఁబడినవి. సులభశైలి, మనోజ్ఞము	1- 0- 0
II కనకవల్లి — జరిగిన విచిత్రకథ. వచనము. చదివినకొలఁది రుచికలిగించును. నూటపదార్లబహూకృతివడసినది.	0-12- 0
III లక్షణచంద్రిక — ఒక్కతూరి తన్నుఁ గన్నారంగన్నవారిచేఁ గవనమల్లింతుననబిరుదుగలది	0- 4- 0
IV భాగవతకథావళి — భారతభాగవతకథలిందిరువది వచనరూపమునఁ బొందుపరుపబడినవి దీనిని జదివినవారికి భాషాభివృద్ధియు సత్కృతికల్పన బుద్ధియు మనశ్శుద్ధియుఁ గలుగును.	0- 6- 6
V విజయదశమికీర్తనలు — పూర్వపుదశరా పద్యాలవలె మతములనుబట్టి కాకవృత్తులనుబట్టిచి [illegible] రంజకముగ వ్రాయబడియె.	0- 1- 6
[illegible] చరి యష్టావధానము — సభికుల య [illegible] గలది.	0- 1- 0

END OF
TITLE